# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

మంగళవారం 14, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు




## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

: కలెక్టర్ విపి గౌతమ్

16లో...



# శభాష్.. పోలీస్

2 లో..

**గంజాయి రవాణాపై నిఘా నేత్రం**

**ఫలిస్తున్న పోలీస్ వ్యూహం**

**భారీగా పట్టుబడుతున్న గంజాయి నిల్వలు**

**సోమవారం టన్నుకు పైగా గంజాయి స్వాధీనం**

గంజాయి రవాణాకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్డాగా మారుతున్న నేపథ్యంలో ఈ అపవాదును తుడిచివేసేందుకు జిల్లా పోలీస్ బాస్‌లు నడుం బిగించారు. స్మగ్లర్ల కదలికలపై నిఘా పెంచడం ద్వారా భారీగా గంజాయి నిల్వలను స్వాధీనం చేసుకుంటున్నారు. మెరుపు దాడులు.. వాహన తనిఖీల ద్వారా స్మగ్లర్లకు చుక్కలు చూపిస్తున్నారు. జిల్లాలో నిత్యం ఏదో ఒక మూలన భారీగా గంజాయి స్వాధీనం చేసుకుంటూ ఖాకీ పవర్ చూపిస్తున్నారు. గంజాయి రహిత జిల్లాగా ఉమ్మడి జిల్లాను నిలిపేందుకు అధికారులు చేస్తున్న కృషిపై సర్వత్రా అభినందనలు వ్యక్తం అవుతున్నాయి. సోమవారం ఒక్క రోజే అటు భద్రాచలం, ఇటు ఖమ్మంలో టన్నుకు పైగా గంజాయి పట్టుబడడం సంచలనంగా మారింది.

# నోరు తెరిస్తే.. అబద్ధాలే



2 లో..

**కేసీఆర్ హామీలు ఒట్టి బూటకాలే**

**తెలంగాణ సమాజం కేసీఆర్‌ను నమ్మే పరిస్థితి లేదు**

**టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతారని తెలంగాణ సమాజం కేసీఆర్‌ను నమ్మే పరిస్థితి లేదని హస్తం పార్టీ తప్ప మరే పార్టీ కూడా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి భరోసా ఇవ్వలేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలనాగునైనా కౌగిలించుకుంటాం కాని కల్వకుంట్ల కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ దాపుల్లోకి కూడా రానివ్వమని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా పినపాక నియోజకవర్గంలో సోమవారం ఆయన పాదయాత్ర నిర్వహించారు.

## దేశానికి చేతల్లో కూడా చూపించాలి

అందరూ విద్యాభ్యాస సమయంలో భారతదేశం నా మాతృభూమి అనే ప్రతిజ్ఞను చేసి చదువుకొని వివిధ స్థానాల్లో స్థిరపడిన వారే అయితే చదువుకున్నప్పటి దేశభక్తిని మనం చేతుల్లో చూపిస్తున్నామా...? లేదా అనే అంశాన్ని ప్రతి ఒక్కరూ ఆత్మావలోకనం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి న్యాయపరమైన అవగాహన సదస్సు నిర్వహించారు.

16లో...





## భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి

తీర్థాల జాతరను పకడ్బందీగా నిర్వహించాలి

సమీక్ష నిర్వహించిన అడిషనల్ కలెక్టర్ మధుసూదన్

16 లో..



16లో..

## మిగిలింది 47 రోజులే...

- ప్రతీ రోజు 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్లు

# గంజాయిపై 'ఖాకీ'ల ఉక్కుపాదం

- ఈ ఏడాది ఇప్పటి వరకు 1.3 టన్నుల గంజాయి స్వాధీనం
- మొత్తం 11 కేసుల్లో 32 మంది అరెస్టు
- గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన 18 మంది వ్యక్తులపై పీడీయాక్టు నమోదు
- భద్రాచలంలో 488 కేజీల గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్

కొత్తగూడెం/భద్రాచలం, ప్రభాతవార్త :

ఇప్పుడు ఎక్కువగా వినిపించే పేరు గంజాయి... ఎందుకంటే గంజాయి తాగితే ఎంత మత్తు ఇస్తుందో... దాన్ని విక్రయిస్తే కూడా అంతే మొత్తంలో కాసులు తెచ్చి పెడుతుందనేది అందరికీ తెలిసిందే. అయితే ఇందుకోసం సరిహద్దు రాష్ట్రాల్లో సాగు చేస్తున్న గంజాయిని గుట్టుచప్పుడు కాకుండా జిల్లాలోకి తీసుకొచ్చి గుట్టుచప్పుడు కాకుండానే విక్రయిస్తున్నారు.. అసలు ఈ విషయం బయటికి రాదులే... ఇదెవరికీ తెలియదులే... అనుకొని దర్జాగా గంజాయి రవాణా చేస్తున్న స్మగ్లర్లపై పోలీసులు ఉక్కుపాదం మో పారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినీత్ గంజాయి రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అసలు పొరుగు రాష్ట్రాల నుంచి గంజాయి జిల్లాలోకి ప్రవేశించిందంటే చాలు వెంటనే పోలీసులు అలెర్ట్ అయిపోతున్నారు. ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీ చేస్తూ అనుమానం ఉన్న వాహనాలను మరీ నిషితంగా పరిశీలించి గంజాయి, నిషేదిత వాటిని దేనినైనా రవాణా చేస్తున్నా వెంటనే వారిపై యాక్షన్ తీసుకుంటున్నారు. దీంతో గంజాయి రవాణా చాలా వరకు తగ్గిందనుకునే సమయంలోనే తాజాగా భద్రాచలంలో జరిగిన సంఘటనతో మళ్లీ తెరపైకి వచ్చేసింది. మహా అయితే ఒకటి, రెండు, మూడు కిలోల గంజాయిలను బైక్‌పై బ్యాగుల్లో వేసుకొని రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు పట్టుకున్నారని మనం ఎక్కువగా వార్తల్లో వింటుంటాం... కానీ 2023 జనవరి నుంచి ఇప్పటి వరకు ఇంత పెద్ద మొత్తంలో గంజాయిని తరలించడం ఇదే తొలిసారి అని చెప్పవచ్చు. ఎందుకంటే ఒకేసారి 488 కేజీల గంజాయిని తరలిస్తున్నప్పుడు పోలీసులు వాటికి అడ్డుకట్ట వేసేశారు. చాకచక్యంగా పట్టుకొని విచారించగా అసలు వాస్తవాలు బయటపడ్డాయి.

### – ఈ ఏడాది ఇప్పటి వరకు 1.3 టన్నుల గంజాయి స్వాధీనం

ఈ సంవత్సరం అనగా 2023 జనవరి నుంచి ఇప్పటి వరకు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన 18 మంది వ్యక్తులపై పీడీయాక్టును నమోదు చేశారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు భద్రాచలం ఏఎస్పీ, సీసీఎస్ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకు 11 కేసుల్లో 32 మందిని అరెస్టు చేయగా, వారి వద్ద నుంచి 1.3 టన్నుల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వం గంజాయి అక్రమ రవాణాను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు చేపడుతుంది. ఇందులో భాగంగానే గంజాయి అక్రమ రవాణాదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయడం జరిగింది. ఎవరైనా ప్రభుత్వ నిషేదిత గంజాయిని అక్రమంగా తరలించాలని చూసినా, వారికి ఆర్థికంగా సహకరించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వినీత్ హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, వ్యహారశైలిపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, పిల్లలు మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లుగా తెలిస్తే పోలీసులకు సమాచారం ఇసేనత వారికి సాధారణ కౌన్సిలింగ్ నిర్వహించి వారి ఉజ్వల భవిష్యత్తు కోసం దిశా నిర్దేశం ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ చెప్తున్నారు.

### – భద్రాచలంలో 488 కేజీల గంజాయి స్వాధీనం

జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ వినీత్ వివరాలు వెల్లడించారు. భద్రాచలంలో ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో సీసీఎస్ పోలీసులు, భద్రాచలం పోలీసులు తమ సిబ్బందితో కలిసి భద్రాచలం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా బస్టాండ్ వైపు నుంచి భద్రాచలం బ్రిడ్జి వైపుగా వస్తున్న రెండు ఇన్నోవా వాహనాల నుంచి పోలీసు వారిని చూసి ఇద్దరు డ్రైవర్లు వాహనాలను వదిలేసి పారిపోతుండగా గమనించి వారిని వెంబడించి పట్టుకొని విచారించడం జరిగింది. అనంతరం ఏపీ 29 బీఆర్ 1116, ఏపీ 08 ఏజెడ్ 9868 నంబర్లు కలిగిన ఈ రెండు ఇన్నోవావాహనాలను తనిఖీ చేయగా సుమారు రూ.97,60,000 విలువ కలిగిన 488 కేజీల ప్రభుత్వ నిషేది గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను విచారించగా సారపాక గ్రామం తాళ్లగొమ్మురుకు చెందిన డి.శివశంకర్‌రెడినడ, సారపాక మజీద్‌కాలనీకి చెందిన నాగేంద్రబాబు అని తమ వివరాలను తెలిపారు. ఆంధ్రప్రదేశ్ – ఒడిసా సరిహద్దు పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుంచి నిషేదిత గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్ర రాష్ట్రం జహీరాబాద్‌కు చెందిన అమీర్ అనే వ్యకినతకి అమ్మడానికి తరలిస్తున్నట్లు వీరిరువురు అంగీకరించారు. ప్రధాన నింధితుడైన శివశంకర్‌రెడినడ మూడు కేసుల్లో ఉన్నాడు. అయినా అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో అతనిపై పీడీ యాక్టు నమోదుకు ప్రతిపాదన చేయడం జరుగుతుంది.

గతంలో కూడా పలుమార్లు శివశంకర్‌రెడ్డి నిషేదిత గంజాయిని ఆంధ్రా – ఒడిస్సా సరిహద్దు నుంచి కొనుగోలు చేసి అక్రమంగా తరలించి జహీరాబాద్‌కు చెందిన అమీర్, ఆదిత్యకు అమ్మి అక్రమంగా డబ్బులు సంపాదించినట్లు విచారణలో తేలింది. అనంతరం పట్టుబడిన వీరి వద్ద నుంచి 228 ప్యాకెట్లలోని 488 కేజీల గంజాయిని, రెండు ఇన్నోవా కార్లను, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు ఎస్పీ వెల్లడించారు. భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోషిక్, సీసీఎస్ సీఐ వేణుచందర్, భద్రాచలం సీఐ నాగరాజురెడ్డి, ఎస్సైలు తిరుపతి, కారం సురేష్, వంశీకృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సుమారు రూ. కోటి విలువ

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో గల ఫారెస్టు చెక్‌పోస్టు నందు ఆదివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో సీసీఎస్‌పోలీసులు, భద్రాచలం పోలీసులు తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బస్టాండ్ వైపు నుండి భద్రాచలం బ్రిడ్జివైపుగా వస్తున్న రెండు ఇన్నోవా వాహనాల నుండి పోలీసు వారిని చూసి ఇద్దరు డ్రైవర్‌లు వాహనాలను వదిలేసి పారిపోతుండగా గమనించి వారిని వెంబడించి పట్టుకుని విచారించారు. అనంతరం వదిలేసిన ఏపీ29బిఆర్ 116, ఏపీ09ఏజెడ్ 9868 అను నెంబర్లు కలిగిన ఇన్నోవా వాహానాలను తనిఖీ చేయగా రూ. 97,60,000ల విలువ గల 488 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను విచారించగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన శివాకర్‌రెడ్డి, మరొక వ్యక్తి తాళ్లగొమ్మూరు, సారపాక గ్రామానికి చెందిన నాగేంద్రబాబు లుగా వీరు ఆంధ్రప్రదేశ్ – ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్ర రాష్ట్రం జహీరాబాద్‌కు చెందిన అమీర్ అనే వ్యక్తికి అమ్మడానికి తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని పోలీసులు ప్రకటించారు.

ఈ విషయమైన భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్ జీ సోమవారం తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్య నిందితుడైన శివశంకర్‌రెడ్డి గతంలో మూడు కేసులలో ఉన్నాడని, అయినా అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో అతనిపై పీడీ యాక్ట్ నమోదుకు ప్రతిపాదన చేయడం జరుగుతుందని, గతంలో కూడా పలుమార్లు శివశంకర్‌రెడ్డి నిషేధిత గంజాయిని ఆంధ్రా – ఒడిస్సా సరిహద్దు నుండి కొనుగోలు చేసి అక్రమంగా తరలించి జహీరాబాద్‌కు చెందిన అమీర్, ఆదిత్య అనే వ్యక్తులకు అమ్మి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. అనంతరం పట్టుబడిన వీరి వద్ద నుండి 228 ప్యాకెట్లలో 488 కేజీల గంజాయిని, రెండు ఇన్నోవా కార్లను, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన 18 మంది వ్యక్తులకు పీడీ యాక్టును నమోదు చేయడం జరిగిందని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు భద్రాచలం ఏఎస్పీ, సీసీ ఎస్ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు 11 కేజీలలో 32 మందిని అరెస్టు చేసి 1.3 టన్నుల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు.

### –యువత చెడు మార్గాల్లో ప్రయాణించవద్దు .. ఎస్పీ

యువత చెడు మార్గాలలో డబ్బు సంపాదించడమే ధ్యేయంగా ప్రయాణిస్తూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అటువంటి చెడు మార్గాలలో యువత ప్రయాణించవద్దని, యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వం గంజాయి అక్రమ రవాణాను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు చేపడుతుందని ఎస్పీ వినీత్ .జీ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే గంజాయి అక్రమ రవాణాదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలించాలని చూసినా, వారికి ఆర్థికంగా సహకరించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, వ్యవహార శైలీపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, తమ పిల్లలు మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లుగా తెలిస్తే పోలీసు వారికి సమాచారం ఇస్తే వారికి సాధారణ కౌన్సిలింగ్ నిర్వహించి వారి ఉజ్వల భవిష్యత్తు కోసం దిశానిర్ధేశ్యం ఇవ్వడం జరుగుతుందని తల్లిదండ్రులకు వివరించారు.

# గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర ముఠా సభ్యుల అరెస్టు

**-40 లక్షల విలువ గల 401 కిలోల ఎండు, పొడి గంజాయి,**

**ఎంహెచ్ 08 హెచ్ 1336 నెంబర్ గల డీసీఎం వాహనం స్వాధీనం**

**విశాఖ పట్టణం నుండి మహారాష్ట్రకు పొడి గంజాయి రవాణా**

**అదుపులోకి ఇద్దరు నిందితులు**

**మీడియా సమావేశంలో వివరాలు పోలీసు కమిషనర్ విష్ణు యస్. వారియర్**

ఖమ్మం, ప్రభాతవార్త

విశ్వసనీయ సమాచారం మేరకు ఖమ్మం ఏసీపీ గణేష్ ఆధ్వర్యంలో ఖమ్మం టూటౌన్ సిఐ శ్రీధర్ తన సిబ్బందితో నగరంలోని వైరా నుండి సూర్యాపేట వెళ్లు రహదారిలో టేకులపల్లి బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో ఆంధ్ర పదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్టణం దగ్గర నుండి మహారాష్ట్రలోని అకోలా పట్టణా నికి గంజాయి తరలిస్తూ ఉన్న డీసీఎంలో నిల్వ ఉంచిన గంజాయి లోడు పట్టుకు న్నట్లు సిపి విష్ణు వారియర్ తెలిపారు. ఇద్దరు నిందితులను, వారు తరలిస్తున్న సుమారు 62 లక్షల రూపాయల విలువ గల 401 కిలోల గంజాయిని, డీసీఎం వాహనాన్ని స్వాధీనం పరచుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులు ఇట్టి గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ పట్టణం నుండి మహారాష్ట్రలోని అకోలా పట్టణా నికి తరలిస్తున్నట్లు వెల్లడించారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మజిల్లా సరిహద్దుల మీదుగా గం జాయి అక్రమ రవాణాను నియంత్రిం చేందుకు భాగంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పక డ్బందీ చర్యలు చేపట్టి గంజాయి తరలింపు మూ లాలను పసిగట్టే పనిలో ఉన్నామని తెలిపారు.

### నిందితుల వివరాలు

1. షేక్ ఆసిఫ్, తండ్రి షేక్ రహీం, వయస్సు 27, ముస్లిం, కూలి పని, నివాసం ఇస్లాంపుర, పాత బస్తీ, అకోల

# నోరు తెరిస్తే అబద్ధాలే

అశ్వాపురం మండలం గొల్లగూడెం నుండి మణుగూరు పట్టణం వరకు 15 కిలోమీటర్ల పాదయాత్రలో రేవంత్‌రెడ్డికి భారీ స్వాగతం లభించింది. మణుగూరు పట్టణంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద భారీ జనసందోహం నడుమ ఆయన ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఆయన ప్రసంగించిన తీరుకు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. 12 మంది అమర వీరుల త్యాగాలతో ఆవిర్భ వించిన తెలంగాణలో దొరల గడీల పాలన మూలంగా బడుగు, బలహీన వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని రేవంత్‌రెడ్డి ఆవేధన వ్యక్తం చేశారు. తన పాదయాత్రకు వస్తున్న స్పందనతో కడుపు రగిలిన కేసీఆర్ కుటుంబం తనపై పేలుతున్న అవాకులు, చవాకులకు అతిత్వరలో ప్రజలు బుద్ధి చెప్పబోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్ కనీసం తన పార్టీ అధ్యక్షుడిగానైనా దళితుడిని పెట్టే దమ్ము ఉందా అని ఆయన ప్రశ్నించారు. 130 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి ఈ రోజు ఓ దళితుడు అధ్యక్షుడిగా ఉన్న విషయాన్ని కేసీఆర్ గుర్తు పెట్టుకోవాలన్నారు. పినపాక నియోజకవర్గంలో అరాచక పాలన కొనసాగుతుందని మండిపడ్డ రేవంత్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యేను తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల హామీ నెరవేర్చలేని ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇళ్లు తీసుకున్న వారిని మాత్రమే ఓటు అడగాలని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ప్రతి గ్రామంలోనూ తాము ఓట్లు అడుగుతామని చేతనైనే గెలిచి చూపిం చాలన్నారు. తన ఈ పాదయాత్రలో అడుగడుగున తెలంగాణ ప్రభుత్వ బాధితులు పోడు భూముల కోసం, ముంపు ప్రాంతాల్లో పక్కా ఇళ్ల కోసం ప్రభుత్వ ఉద్యోగులు తాము ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం అనేక వినతి పత్రాలు ఇచ్చి తమ గోడు వెలిబుచ్చుకున్నారని, వారందరికి రానున్న కొత్త సంవత్సరంలో ఏర్పడబోయే తమ ప్రభుత్వ హాయంలో పరిష్కారం దొరుకుతుందని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. తొమ్మిదేళ్ల పాలనలో అమలు సాధ్యం కాని హామీ తొమ్మిది నెలల్లో అవుతుందంటే తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఉండటానికి పేద వాడికి రెండు గదుల ఇళ్లు లేదు కాని, రూ.2000 కోట్ల రూపాయలతో రాష్ట్రం నడివొడ్డున రాజభవనం లాంటి సచివాలయం నిర్మించుకుని రాచరిక పాలన కోసం కేసీఆర్ ఉవ్విళ్లూరుతున్నారని రేవంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. స్థానిక ఎమ్మెల్యేపై రేవంత్ రెడ్డి ఏం మాట్లాడతారోనని కార్యకర్తలు, ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని కాంతారావు లాగు ఊడపీకి ఇంట్లో కూర్చోపెట్టే రోజులు దగ్గర పడ్డాయని ప్రతి కార్యకర్త ఆయనకు గుర్తు చేయాలని రేవంత్‌రెడ్డి వ్యం గ్యంగా కాంతా రావును విమర్శించిన తీరుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కాంగ్రెస్ కార్యకర్తలు పైసా పైసా కూడబెట్టి పార్టీ కార్యాలయం నిర్మిస్తే ధర్నాలు, రాస్తారోకోలు చేసి పార్టీ కార్యాలయం కోసం పోరాటం చేస్తే పోలీసులు అక్రమ కేసులు బనాయించడం నియంత పాలనను తలపిస్తుందన్నారు. ఖచ్చితంగా వచ్చే ప్రభుత్వంలో పార్టీ కార్యాలయం స్వాధీనం పరుచుకోవడంతోపాటు కాంతారావుకు బేడీలు వేసి జైలులో పెట్టడం ఖాయమని అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. పోడు రైతులకు పట్టాలు దక్కాలన్నా, పేదలకు పక్కా ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు కావాలన్న, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ కావాలన్న, ఆడపడుచులకు రూ.500లకే వంట గ్యాస్ అందాలన్న, నిరుద్యోగ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెండుగా దక్కాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అవుతుందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ ఓ నమ్మక ద్రోహి అని యావత్ కాంగ్రెస్ నాయకులు అధినేత్రి సోని యమ్మకు విజ్ఞప్తి చేసినప్పటికీ తెలంగాణ కోసం మరో బిడ్డ ఎవరూ బలిదానం కాగూడదన్న ఒకే ఒక్క కడుపు తీపితో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే అధికాస్త దొరల గడీల పాలనతో తిరిగి అదోగతి పాలైందని రేవంత్‌రెడ్డి ఆవేధన వ్యక్తం చేశారు. కవులు, కళాకారులు గొంగడి దులపాల్సిన సమయం ఆసన్నమైందని కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య వంతుల్ని చేసి కుటుంబ పాలన నుంచి విముక్తి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ కుటుంబానికి ఆయన పిలుపు ఇచ్చారు. ఇదే వేదికపై ములుగు ఎమ్మెల్యే సీతక్క పినపాక శాసన సభ్యుడి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోలీసులను అడ్డంపెట్టుకుని స్థానిక శాసన సభ్యులు అరాచక పాలన కొనసాగిస్తున్నారని కాంతారావును ఇంటి బాట పట్టించడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. పోడు భూముల కోసం పార్టీ మారుతున్నానని ప్రకటించిన కాంతారావు అదే పోడు భూముల కోసం పోరాటం చేసిన గిరిజనులపై అక్రమ కేసులు బాణాయించి జైళ్లల్లో పెట్టించడం దుర్మార్గమైన చర్య కాదా అని సీతక్క ప్రశ్నించారు. ఈ పాదయాత్రలో మాజీ ఎంపీ పోరిక బలరాంనాయక్, సురేష్‌శట్కర్, మల్లు రవి, సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి వర్గీయుల భారీ బైక్ ర్యాలీ

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి





**వైరా, ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**
ఈ నెల15వ తేదీన అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో జరుగు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ వైరాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ నుండి మధిర రోడ్డులో ఉన్న మార్కెట్‌యార్డ్ వరకు కొత్తగూడెం రోడ్డులోని ఐఎంఎల్ డిపో వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించచారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి బలపరిచిన వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయబాయి మాట్లాడుతూ ఈ నెల15వ తేదీన జరగనున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని ప్రతి గ్రామగ్రామాన పల్లె పల్లె నుండి పొంగులేటి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ఆమె పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, మండల కన్వీనర్ మిట్టపల్లి నాగి, చేపల సొసైటీ అధ్యక్షులు షేక్ రహహీం, నాయకులు చింతనిప్పు సుధాకర్, కొల్లి రమేష్, పోలా శ్రీనివాసరావు, కాంపాటి శేషగిరి, జాలాది రామకృష్ణ, పాశం రవి, పంది సైదులు, ఐలూరి మోహన్‌రెడ్డి, దోనేపూడి సురేందర్, తిరుపతి శ్రీను, దార్ల శేఖర్, సంగెపు వెంకన్న, మోదుగు లక్ష్మయ్య, కన్నెగంటి వెంకటేశ్వర్లు, నట్లగట్ల బాబు, పర్సా రవి, పర్సా వెంకట్, ఉయ్యూరు రామకృష్ణ, బండారు తిరుపతిరావు, తోటపల్లి కృష్ణ మేడిశెట్టి కృష్ణ, కారుకొండ నరేస్, ఏదునూరి వెంకన్న, మూడుముంతల బుజ్జి, నాళ్ళ రమేష్, రేమల్ల సురేష్, పొన్నం ప్రసాద్, సరిపూడి రాము, మామిడాల నవీన్, గుడిపూడి వెంకటేష్, బొగ్గుల వాసిరెడ్డి, నల్లగట్ల తిరుపతిరావు, కన్నెగంటి నాగరాజు, ఉయ్యూరు నాగేశ్వరరావు, దార్న వెంకటేశ్వర్లు, దేవళ్ళ గోవిందరావు, దుగ్గిరాల జాకోబ్, నవీన్,బుడిగి వెంకన్న, మోరే శ్రీకాంత్, పంది నరేష్, దొంతా నర్సింహారావు, మాదం వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి రమేష్, కొమ్మూరి శ్రీనివాసరావు, బొర్రా సర్వేశ్వరరావు, నిప్పు, మూడుముంతల కోటయ్య, దుర్గ చిన్నరాములు, తుర్క బాబు, ఇండ్ల గోపాలరావు, షేక్ ఖాదర్, వెంకటయ్య, దేవిశెట్టి సైదులు, ఊరుకొండ శ్రీను, కుదురుపాక వెంకన్న, రేచర్ల రామారావు, షేక్ షావుద్దీన్, భాష, సలీం, సత్తార్, కొమ్ము కొండ, కరిసె తిరుమలరావు, తోటపల్లి రాములు, తడికమళ్ళ బాబు, ఒర్సు కోటేశ్వరరావు, పామర్తి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి



**ఎర్రుపాలెం, ప్రభాతవార్త :**
ఎదురెదురుగా వస్తున్న 2ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బనిగండ్లపాడు సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై ఎం సురేష్ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని బనిగండ్లపాడు సమీపంలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస్‌రెడ్డి తన తండ్రి శీలం సాంబశివారెడ్డి (65)ని తన బైక్ పై వెనక ఎక్కించుకుని బనిగండ్లపాడు నుండి బుచ్చిరెడ్డిపాలెం వెలుతుండగా ఆంజనేయ స్వామి దేవాలయం గుట్టమూల మలుపు వద్ద బుచ్చిరెడ్డిపాలెం వైపు నుంచి బనిగండ్లపాడు వస్తున్న మెలుగుమాడు గ్రామానికి చెందిన రేలచర్ల వెంకటేశ్వరరావు అనే వ్యక్తి వాహనంపై వస్తూ 2 బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో సాంబశివారెడ్డికి తీవ్ర గాయాలు, శ్రీనివాస్ రెడ్డి కి కాలు విరగడంతో వారిని హుటా హుటిన మధిర ఆస్పత్రికి తరలించడంతో సాంబశివారెడ్డి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య వివాహితులైన ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# పోస్టింగ్ ఇచ్చారు....డిప్యూటేషన్‌పై పంపించారు

**- కామేపల్లి డాక్టర్ డిప్యూటేషన్ రద్దు చేయాలి.... - తక్షణమే తిరిగి వైద్యశాలకు పంపించాలి...**

## ఏజన్సీ ప్రాంత రోగులు, మండల వాసుల డిమాండ్

**కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి.శిరీష డిప్యూటేషన్‌ను తక్షణమే రద్దు చేసి వైద్యశాలకు పంపించాలని మండల పరిధి లోని రోగులు, ఏజెన్సీ ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయపక్షాల శ్రేణులు సోమవారం డిమాండ్ చేశారు.జనవరి 1న పోస్టింగ్ ఇచ్చి అదే నెలలో 18వ,తేదీన కంటి వెలుగు కార్యక్రమం కొరకు డిప్యూటీషన్‌పై సంబంధిత జిల్లా



ఉన్నతాధికారులు ఖమ్మం అర్బన్ యుపీహెచ్‌సీకి డిప్యూటేషన్‌పై పంపిచడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.8ఏళ్ళ తర్వాత రెగ్యులర్ డాక్టర్ పోస్ట్ భర్తీ అయిందని చాలా సంతోషించామని, కానీ ప్రభుత్వం సంబంధిత ఉన్నత అధికారులు అనుసరించిన ధోరణి వలన ఏజన్సీ ప్రాంత వాసులము ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.ఈ నేపథ్యంలో తక్షణమే డిప్యూటేషన్ రద్దు చేసి డాక్టర్‌ను వైద్యశాలకు పంపించాలని, తద్వారా తమకు సేలు అందించి ఆదుకోవాలని కోరారు.లేని యెడల ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.కేవలం వైద్యశాలలో ఒక డాక్టరే రోగులకు పరీక్షలు చేయడం,డెలివరీలు చేయడం,ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శించడం,కంటి వెలుగు కార్యక్రమాల పర్యవేక్షణ వంటివి కూడా కష్టతరమౌతుందని వారు వాపోయారు.

## కాంట్రాక్టు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

**మహబూబాబాద్(నెహ్రూసెంటర్),ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**
వైద్యఆరోగ్యశాఖలో జిల్లా కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్స్ పోస్ట్ కోరకు ధరఖాస్తులు అహ్వానించడం జరుగుతుందని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ధరఖాస్తుదారులు నేరుగా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి జిల్లా కార్యాలయంలో ఈ నెల 20వ తేదీలోగా చేసుకోవాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

### సింగరేణి డైరెక్టర్‌లను సన్మానించి ఫిట్ సెక్రటరీ



**సత్తుపల్లి, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:**
సత్తపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టుకు వచ్చిన సింగరేణి డైరెక్టర్‌లు వెంకటేశ్వరరెడ్డి (ఆపరేషన్స్), (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) డైరెక్టర్ శ్రీనివాసరావులు సోమవారం సందర్శించారు. నూతనంగా సింగరేణి డైరెక్టర్‌లుగా పథవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా సత్తుపల్లి వచ్చిన సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకెస్) ఆధ్వర్యంలో జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ జేఎస్ఆర్ .మూర్తి ఆధ్వర్యంలో డైరెక్టర్‌లకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరావులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీఎం చర్చల కమిటీ మెంబర్‌చెన్నకేశ్వరరావు, ఆ సంఘం నాయకులు మాధవరెడ్డి, ఉపేంద్రాచారి, క్రాంతి,సురేష్, ఐపి రెడ్డి, అంబ్రోష్, దయాకర్, రత్నాకర్ బాబు, రమేష్,అజాద్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు పనులకు శంకుస్థాపన



**తల్లాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**
మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్ల పనులకు ఎంపిపి దొడ్డా శ్రీను శంకుస్థాపన చేశారు. బొజ్జా కృష్ణయ్య ఇంటి వద్ద నిర్మించే నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. వెంకటలాల్, దూపాటి భద్రరాజు, రుద్రాక్ష బ్రహ్మం, డిఇ రాంబాబు, వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, ఇంజం కృష్ణార్జునరావు, జక్కంపూడి వీరభద్రరావు పాల్గొన్నారు.

***రూ. 50 వేల ఆర్ధిక సహాయం....*** మండల పరిధిలోని నూతనకల్ గ్రామానికి చెందిన పమ్మి మురళి ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రూ. 50 వేలను స్థానిక టీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు.

### మద్దులపల్లిలో క్రీడా ప్రాంగణం పనులను చేపట్టి పూర్తి చేయాలి

**కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో క్రీడా ప్రాంగణం పనులను సత్వరమే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ సోమవారం కోరారు.ఈ మేరకు గ్రీవెన్స్‌డేలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌కు లిఖిత పూర్వకంగా విన్నవించారు.అనంతరం జాలే శ్రీనుయాదవ్ మాట్లాడుతూ ఇటీవల కలెక్టర్ గ్రామంలో పర్యటించి స్థలాన్ని కేటాయించి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని అధికారులను కోరారని తెలిపారు.అయినప్పటికి అందుకు సంబంధించిన పనులను చేపట్టకపోవడంతో కలెక్టర్‌ను తిరిగి ఆశ్రయించినట్లు ఆయన వెల్లడించారు.




# ఆర్థిక నేరగాళ్లకు ప్రతినిధిగా వ్యవహరిస్తున్న మోడీ

**- జేపీసీ వేసి జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి**

**- సీపీఐ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ ఎదుట ధర్నా**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*

ప్రధాని మోడీ దేశంలోని ఆర్థిక నేరగాళ్లకు ప్రతినిధిగా వ్యవహరిస్తున్నాడని, కోట్లాది రూపాయలు దేశ సంపదను, ప్రజా ధనాన్ని దోచుకుంటున్నా మోడీ నోరుమెదకపోవడం వెనుక ఆంతర్యమేమిటని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రశ్నించారు. అదాని స్టాక్స్ కుంభకోణంలో అదానీపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి ఎదుట ధర్నా చేశారు. అనంతరం పట్టణంలో ప్రధాన కూడళ్ల మీదుగా నిరసన ప్రదర్శన చేశారు. హిబెన్స్‌బర్గ్ నివేదికతో అదాని




అవినీతి, అక్రమాలు బహిర్గతం అయ్యాయని, మోడీ సహకారంతో అదాని దేశ సంపదను దోచుకొని ప్రపంచ కుబేరుల్లో మూడో వ్యక్తిగా స్థానం దకినకంచుకున్నాడని విమర్శించారు. మోడీ ఆదేశాలతోనే ఎస్‌బిఐ, ఎల్ఐసీ సంస్థలు అదాని సంస్థల్లో షేర్ల రూపంలో పెట్టుబడులు పెట్టి వేల కోట్లలో తీవ్రంగా నష్టపోయాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను లూటీ చేస్తున్న అదానీపై తక్షణమే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఆగ్రహాన్ని మోడీ చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, గడ్డం రాజయ్య, బోయిన విజయ్‌కుమార్, రాంబాబు, షాహెన్, రాంజీ, విజయలక్ష్మీ, జ్ఞానయ్య, మోత్కూరి శంకర్, భాగ్యలక్ష్మీ, నాగయ్య, బాజోజు రవి, బాబా, పాషా, అబ్బులు పాల్గొన్నారు.

## ఉల్వనూరు పీహెచ్‌సీని తనిఖీ చేసిన హెల్త్ డైరెక్టర్

*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*



మండలంలోని ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు తనిఖీ చేశారు. 14 సంవత్సరాల నుంచి పైగా 14 పంచాయతీల ప్రజలు పీహెచ్‌సీలో 24 గంటలసేవలు కావాలని నిరీక్షిస్తున్న తరుణంలో హెల్త్ డైరెక్టర్‌కు ఈ విషయాన్ని తెలిపారు. వెంటనే ఆయన స్పందించి పీహెచ్‌సీని 24 గంటలు సేవలు మళ్లీ పునరుద్ధరించాలని డీఎంహెచ్‌వో శిరీషకు తెలిపారు. అనంతరం గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు అందించారు. డీఎంహెచ్‌వో శిరీష, జెడ్పీటీసీ వాసుదేవరావు, వజ్జా వాసు, పాయం నాగేశ్వరరావు, సాగల బాబు, రెడ్డి, శ్రీను, పానుగంటి శ్రీను, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫలించిన ఎంపీపీ సోనా కృషి

**- రైతుల భూములకు హద్దులు కేటాయించిన రెవెన్యూ అధికారులు**

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*

ఉమ్మడి రేగళ్ల గ్రామ పంచాయతీలోని రెవెన్యూ భూ సమస్య, పోడు భూ సమస్య ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా రైతు సోదరులకు ప్రధాన సమస్యగా మారింది. ఈ మధ్యకాలంలో జరిగిన పోడు భూమి సర్వేలో రైతు సోదరులు అందరూ తమ భూములకు సర్వే చేయించుకోగా స్థానిక భూ పట్టాదారు తమ భూములకు హద్దులు తేల్చిన తర్వాతనే హరియాతండా, దూదియాతండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నంబర్



122, 123లో భూములకు పోడు భూములకు పట్టాలు ఇవ్వొద్దని హైకోర్టు నుంచి ఆర్డర్ తేవడంతో స్థానిక రైతులు అయోమయానికి గురవడంతో ఈ సమస్యను రైతు సోదరులందరూ లక్ష్మీదేవిపల్లి ఎంపీపీ భూక్యా సోనాకు రైతు సోదరూలందరూ తెలియజేయడంతో రైతు సోదరులను, స్థానిక ప్రజా ప్రతినిధులను అందరినీ కలుపుకొని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ అనుదీప్ సమస్యను వినతి పత్రంతో సవివరంగా వివరించగా స్పందించిన కలెక్టర్ భూములను సర్వే చేయించి హద్దులను తేల్చాలని సంబంధిత అధికారులను ఆదేశించగా రెవెన్యూ సిబ్బంది రేగళ్ల పంచాయతీలోని భూములకు హద్దులను తేల్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపీపీ సోనా దగనగరుండరి భూములకు హద్దులు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఏడీ కుసుమకుమారి, ఆర్ఐ నరసింహారావు, పారా సర్వేయర్ సుధారాణి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వే ధర్మారావు, ఎఫ్‌బీవో రమేష్‌బాబు, వీఆర్ఏ రమేష్, సర్వేయర్ మురళీకృష్ణ, హర్యాతండా పంచాయతీ సర్పంచ్ అజ్మీరా శ్రీరాం, దూదియాతండా ఉప సర్పంచ్ భట్టు బాల్య, అజ్మీరా హోంజీ, జాటోత్ బిచ్చ, జాటోత్ బాసు, భూక్యా సీతారాం, వార్డు మెంబర్, వివిధ పంచాయతీల రైతు సోదరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సంత్ సేవాలాల్ జయంతోత్సవం వేడుక

*పాల్వంచ, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*



ఈ నెల 15న పాల్వంచ పట్టణం బొల్లోరిగూడెంలో బంజారా భవనంలో జిల్లా స్థాయి సంత్‌సేవాలాల్ జయంతోత్సవం వేడుక నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్, చందునాయక్‌లు అన్నారు. బంజారా భవనంలో సోమవారం విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ 284 జయంతి సందర్భంగా భోగ్‌బండారో కార్యక్రమాన్ని యదాద్రి దేవాలయం స్తపతి మోతిలాల్ సమక్షంలో జరపనున్నారని, రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత బంజారా భవనం ఉన్నది పాల్వంచ మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి కొర్రా రాములు నాయక్, భూక్యా హీరాన్‌గాంధీ, నాయకులు కిషన్ నాయక్, కేసులాల్, రాందాస్, భద్రు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటివెలుగు పరీక్ష కేంద్రం

**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ తనూజ**

*చంద్రుగొండ, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు. వృద్దులు, వికలాంగులు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని దృష్టిలో పెట్టుకొని కంటి వెలుగు కేంద్రాన్ని చంద్రుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి మార్చడం జరిగిందన్నారు. ఈ శిబిరం ఈ నెల 14 నరుంచి 23వ తేదీ వరకు ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘునంద సాయిబాబు, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, కంటి వెలుగు టీమ్ సభ్యులు, ఏఎన్ఎం రాధ, ఆశాలు రుక్మిణి పాల్గొన్నారు.

## సుజాతనగర్‌లో ప్రజాగోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నట్ మీటింగ్

*సుజాతనగర్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*

సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామంలో శక్తి కేంద్రం ఇంచార్జి బూరుగు ప్రసాద్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు భూక్యా రాజేష్ అధ్యక్షతన స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు ఇంచార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలకు, పార్టీ సానుభూతిపరులకు దిశా నిర్దేశం చేశారు. భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల పక్షాన పోరాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు కోనేరు చిన్ని, ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, ఆకుల నాగేశ్వరరావుగౌడ్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్ర జయప్రదం చేయండి

*ములకలపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి వర్క రుక్మధర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన ములకలపల్లిలోని సీఐటీయూ కార్యాలయంలో పాదయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 20న జగన్నాధపురం నుంచి కొత్త కలెక్టరేట్ వరకు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ నాయకత్వంలో పంచాయతీ సిబ్బంది బృందంతో పాదయాత్ర సాగుతుందన్నారు.




పంచాయతీ సిబ్బంది మెడకు ఉరితాడు భిగించారని, వివిధ కేటగిరిలను రద్దుచేసి మల్టీపర్పస్ వర్కర్స్ విధానం తీసుకువచ్చారని ఆరోపించారు. జీవో 51ని సవరించి మల్టీపర్పస్ విధానం వెంటనే రద్దుచేయాలని, పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి రూ.26వేలు కనీసవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాదయాత్రకు పంచాయతీకార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, కాంపాటి నాగరాజు, పసుపులేటి వెంకటేష్, గొడ్ల ప్రసాద్, కొత్తపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మధిర కోర్టు నిర్మాణానికి రూ. 21కోట్లు మంజూరు

*మధిర, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :*

మధిరలో నూతనంగా కోర్టు భవనాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 21కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు సోమవారం హైకోర్టు రిజిస్ట్రార్ భవన నిర్మాణాలకు సంబంధించి నిధుల కేటాయింపులతో కూడిన జారీ చేశారు. దీనిలో పొందుపరిచిన విధంగా ప్రస్తుతం ఉన్న పాత భవనం స్థానంలో నూతనంగా బేస్మెంట్ ఫస్ట్ ఫ్లోర్ సెకండ్ ఫ్లోర్ నిర్మాణాలను చేపట్టనున్నారు. వీటిలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ డెడ్ కోర్టుతో పాటు అదనపు సీవిల్ జడ్జి కోర్టుల నిర్వహణలతో పాటు భవిష్యత్తు అవసరాల మేరకు మరో రెండు కోర్టులను నిర్వహించే విధంగా భవన నిర్మాణ ప్లాన్లను ఆమోధించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జరిగిన శాసన సభ బడ్జెట్ సమావేశాలలలో శాసన సభ్యులు సీఎల్పీ నేత మల్లు భట్టి



Building at Madhira – Submission of remarks – Proposed future plan for Four Court building – Present proposed construction of two Court building in the place of old Court building in the premises of Court Building at Madhira in Khammam District – Permission – Accorded.

READ:1. High Court's Proceedings in Roc.No.230/2019 D.B(II), dated 14.06.2019
2. High Court's Letter in Roc.No.333/2021 D.B(II), dated 12.10.2022
3. Letter Dis.No.4231, dated 10.11.2022 from the Principal District & Sessions Judge, Khammam District.

ORDER: ROC.No. 333/2021 DB(II) DATED: 13.02.2023

The High Court is pleased to pass the following order:

In the circumstances stated by the Principal District & Sessions Judge, Khammam District in the letter 3rd read above, permission is hereby accorded for construction of new Two Court Building Complex comprising of Basement, ground floor and first floor (which can be extended to Four Courts) in the place of the old Court Building at Madhira in Khammam District as per Nyaya Nirman Plans at the cost of Rs.21,00,00,000/- and further obtain and submit the Detailed Project Report for the above said construction.

విక్రమార్క మధిర కోర్టు శిథిలావస్థకు చేరిన విషయంతో పాటు ప్రస్తుతం తాత్కాలికంగా పశుసంవర్దక శాఖ కార్యాలయం ఆఆవరణలో నిర్వహిస్తున్న పరిస్దితులను ముఖ్యమంత్రి దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. పలుమార్లు నిధుల కోసం విన్నపాలు చేపినప్పటికి స్పందించకపోవడంపై సభాముఖంగా ఆవేదన వ్యక్తం చేసిన ఆయన తన నియోజకవర్గ అభివృద్ధికి నిదుల కేటాయింపుతో పాటు మధిర పట్టణంలో అంతర్గత డ్రైనేజీ నిర్మాణాలు నూతన కోర్టు నిర్మాణానికి నిధుల కేటాయింపు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం సీఎం కేసీఆర్ గతంలో ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్న మధిర కోర్టు భవన నిర్మాణానికి సంబందించిన ఫైల్‌నుఆర్దిక శాఖ ద్వారా రూ. 21కోట్లను తక్షణం మంజూరు చేస్తూ న్యాయశాఖ ద్వారా హైకోర్టుకు తెలిపారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రర్ ఖమ్మం జిల్లా జడ్జిని ఉదాహరిస్తూ ఉత్తర్వులను వెల్లడించారు. సదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కోర్టు భవన నిర్మాణానికి సంబ:దించి స్దానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క కృషితో ప్రభుత్వ నిదులు మంజూరు చేయడం పట్ల మధిర న్యాయవాదులు పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## మధిర ప్రభుత్వ కళాశాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించండి...



*మధిర, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :*

ఎందరికో విద్య ధానం చేసిన మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్రం ఆర్దిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును సోమవారం కోరారు. హైదరాబాద్‌లోని బీఆర్‌కె భవన్‌లో జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రిని కలిసిన ఆయన మధిర నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు అభివృద్ధికి కావల్సిన నిధులు విషయమై నివేదించారు. కొద్ది రోజుల క్రితం కళాశాలలో సందర్శించి విద్యార్ధులతో అధ్యాపకులతో సమావేశమయ్యానని తాను స్వయంగా పరిశీలించిన అంశాలను సంబందించిన లింగాల మంత్రి హరీష్‌రావుకు విన్నవించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని లింగాల కమల్‌రాజు తెలిపారు.

## హత్ సే హాత్ జోడో పాదయాత్రలో పాల్గొననున్న భట్టి



*మధిర, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :*

నేడు భద్రాచలం చేరుకోనున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపడుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో మల్లు గట్టు విక్రమార్క పాల్గొననున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిర్యాల రమణగుప్తాలు తెలిపారు. మధిర మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ శాఖ అద్యక్షులు, డివిజన్ కిమటీ అధ్యక్షులు వివిద శాఖల అధ్యక్షులు ఈ పాదయాత్రలో పాల్గొని రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కతో కదం కదం కలిపి హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో పాల్గొనవల్సిందిగా కోరారు.

## నిరుపేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేయాలి

*చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూంలను మంజూరు చేసి పంపిణీ చేయాలని టిపిసీసీ కార్యవర్గ సభ్యుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు గంగ్ర సత్యనారాయణ రావు చేపట్టిన హాత్ సే హాజ్ జోడో యాత్రసోమవారం సాగింది. యాత్రలో భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు కాల్వల భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

## నిలుపుదల చేసిన రైతుబంధును రైతులకు చెల్లించాలి...

*కామేపల్లి, ప్రభాతవార్త :*

సీతారామ ప్రాజెక్టు కాల్వల భూ నిర్వాసితులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారంను చెల్లించాలని, ప్రభుత్వం నిలుపుదల చేసిన రైతుబంధు పరిహారంను రైతుల బ్యాంక్ అకౌంట్లలో జమచేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, భూ నిర్వాసితుల కన్వీనర్ దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. కామేపల్లి, ఏన్కూరు మండలాల సీతారామ ప్రాజెక్టు కాల్వల భూ నిర్వాసితులు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి వినతిపత్రం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాల్వల నిర్మాణం కోసం 2018లో భూ సేకరణ కోసం భూ సర్వే జరిపి రైతులకు పరిహారం చెల్లించడం



కోసం అవార్డు ప్రకటించి 4సంవత్సరాల పూర్తి అయిన భూ నిర్వాసితులకు పరిహారం ఎకరాకు రూ.10.50లక్షలు నిర్ణయించి నేటికి రైతులకు ఇవ్వకుండానే 2019నుంచి రైతుబంధు కూడా నిలుపుదల చేయడం జరిగిందని దీంతో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం భూమి రిజిస్ట్రేషన్ విలువ పెంచిందని దానికి అనుగుణంగా ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఎకరాకు రూ. 25లక్షలు పరిహారం చెల్లించాలన్నారు. సాగుభూముల్లో ఉన్న బావులు, బోరు పైపులు, చెట్లు రీ సర్వే చేసి రైతులకు పరిహారంలో అన్యాయం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా నాయకులు చెరకుమల్లి కుటుంబరావు, నిర్వాసితుల సంఘం నాయకులు రెడబోతు గోపిరెడ్డి, ఆంగోత్ బాలాజీ, సామ రామిరెడ్డి, కొమ్మినేని భద్రయ్య, రవి, నరేష్, అర్జ్య, ఈసం కోటయ్య, గోపయ్య, రైతులు భూ నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## యువనేత బీపీ నాయక్ సుడిగాలి పర్యటన



*బోనకల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :*

బోనకల్ గ్రామంలో నవదుర్గ ఆలయ అర్చకులు వారి కుమార్తె వివాహ వేడుకలలో సతీసమేతంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణతో కలిసి పాల్గొని నూతన వధూవరులను వైరా నియోజకవర్గ నాయకులు బీపీ నాయక్ సోమవారం ఆశీర్వదించారు. ఈ సందర్బంగా వైరా పట్టణంలో వైరా టౌన్ అధ్యఒఉలు ఏలే భద్రయ్య నూతన గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో బీపీ నాయక్ పాల్గొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏన్కూరు మండల, గ్రామంలో ఇటీవల మరణించిన ఒక ముస్లీం వ్యక్తి కుటుంబాన్ని మండల అధ్యక్షులు నల్లమోతుల రమేస్, జిల్లా నాయకులు కొవ్వూరి నాగేశ్వరరావు, నరుకుల వెంకటేశ్వరరావులతో కలిసి పరామర్శించి, ఆర్దిక సహాయాన్ని అందజేసి బీజేపీ పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడొద్దని బీపీ నాయక్ భరోసా ఇచ్చారు. సింగరేణి మండలం కారేపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పుల్లయ్య గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో ఓదారుస్తూ బీపీ నాయక్ పరామర్శించారు. అనంతరం ఆర్దిక సహాయాన్ని అందజేస్తూ వారు వెంటనే కోలుకోవాలని కోరారు. సింగరేణి మండలం కారేపల్లి గ్రామంలో 25,26 పరిదిలో ఏర్పాటు చేసిన శక్తి కేంద్రాల స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్‌లో పాల్గొని ప్రసంగించిన బీపీ నాయక్, తన ప్రసంగంతో కేసీఆర్ నిరంకుశ నియంతృత్వ అవినీతి కుటుంబ పాలనను బంగాళాఖాతంలో విసిరి వేయాలని పలు పదునైన వ్యాఖ్యానాలు చేస్తూ పార్టీ క్యాడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ తెలంగానలో భారతీయ జనతా పార్టీ ప్రభ/త్వం రాబోతుందని తెలిపారు. వైరా రూరల్ మండలం కొండకుడిమ గ్రామంలో ఏర్పాటు చేసిన శక్తి కేంద్రాల స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైరా నియోజకవర్గ నాయకులు, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం



*మరిపెడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మాధూరి ఆధ్వర్యంలో సరోజిని నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సరోజినినాయుడు గొప్ప కవయిత్రిగా ప్రపంచ మన్ననలను పొందారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీశైలం, ఫిరోజ్‌ఖాన్, నగేష్, ప్రసాద్, హరి, ప్రేమ్‌సాగర్, శౌరి, నిర్మల ఉన్నారు.

## ఉపాధిహామీ పనుల ద్వారా గ్రామాల అభివృద్ధి

*మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*

మహత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా చెపట్టే పనులతో గ్రామాలల్లో ఎంతో అభివృద్ధి జరుగడమే కాకుండా ప్రజలకు రోజువారి ఉపాధి లభిస్తుందని సర్పంచ్ పంజాల యాకసాయిలు అన్నారు. సోమవారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలో ఉపాధిహామి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎండాకాలంలో పూర్తిగా ప్రజలు పనులు లేకుండా ఉంటారని ఇలాంటి సమయంలో ఉపాధిహామి పథకం ద్వారా ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టడం జరుగుతుందని దీంతో ప్రజలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్, ఫిల్డ్ అసిస్టెంట్ ఉమారాణి, గ్రామస్థులు రంగారెడ్డి, వెంకటయ్య, రాములు, సందీప్, ఉపాధిహామి కులీలు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీల ద్వారా రూ.1600 కోట్ల రుణాలు

**- రుణాలు సకాలంలో చెల్లించి రాయితీలను రైతులు పొందాలి**

**- డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం**



*చంద్రుగొండ, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*

సొసైటీల ద్వారా ఈ ఏడాది రైతులకు రూ.1600 కోట్లు రుణాలను అందజేయడం జరిగిందని డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. సోమవారం స్థానిక డీసీసీబీ బ్రాంచి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతీ యేటా రైతులు సకాలంలో రుణాలు చెల్లిస్తే వడీనడ రాయితీ రావడం జరుగుతుందన్నారు. తద్వారా వడ్డీ భారం తగ్గుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సైతం రైతుల పిల్లలకు విదేశీ చదువుల కోసం రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. రూ.10 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందని, కలెక్టర్ గ్రీవెన్స్‌లో ధరఖాస్తు చేసుకుంటే వెంటనే రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పంట రుణాలపై ఏడు శాతం వడ్డీ చెల్లిసేనత మూడు శాతం మళ్లీ తిరిగి రైతులకు వస్తుందన్నారు. ఈ ఏడాది రూ.90 వేల వరకు రుణాలు ప్రభుత్వం ఇవ్వడానికి నిర్ణయించిందని, అయితే డీసీసీబీ ద్వారా రూ.300 కోట్ల వరకు రుణాలు మాఫీ అవుతున్నాయన్నారు. డీసీసీబీలో రూ.1023 కోట్లు డిపాజిట్‌లు ఉన్నాయని, రూ.380 కోట్లు బంగారు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.

**- నాగశిరోమణికి ఘన నివాళి...**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు సారేపల్లి శేఖర్ సతీమణి సారేపల్లి నాగశిరోమణి (54)కు డీసీసీబీ చైర్మన్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి, అండగా ఉంటామని భరోసా కల్పించాడు. ఆయన వెంట ఎంపీపీ బానోత్ పార్వతి, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు, గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపలిలన సుధాకర్‌రావు, సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గాదె లింగయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జడ వెంకయ్య, సత్తి నాగేశ్వరరావు, కృష్ణయ్య, భారత రాంబాబు, ఆకుల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# వెలాసిటీ విద్యార్థుల ధూంధాం...

**అంబరాన్ని అంటిన వెలాసిటీ సంబురాలు**



*ఖమ్మం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :*

ఖమ్మం నగరంలోని వెలాసిటీ కళాశాల పెస్ట్-2023వార్షికోత్సవ సంబురాలు అంబరాన్ని అంటాయి. మేకల బిక్షమయ్య ఫంక్షన్ హాల్లఓ సోమవారం నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు ఆటపాటలతో ధూమ్‌ధామ్ చేశారు. విద్యార్థుల నృత్యం ప్రదర్శనలకు సబికులు మంత్రముగ్దులయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తరగతి గది నుంచే విద్యార్థులు కష్టపడే తత్వం అలవర్చుకోవాలని, విద్య ద్వారానే మరింత ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కళాశాల చైర్మన్ అండ్ ప్రిన్సిపల్ శెట్టి లక్ష్మణరావు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం రవి మాట్లాడుతూ... కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుంచి అత్యంత ప్రతిభ కనబరుస్తూ ఉన్నత ర్యాంకులను సంపాదించుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉన్నత ప్రగతికి చేరుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ పాట వాళ్ళను వెలికి తీసి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్ళే దిశకు తమ కళాశాల పాటు పడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డిన్ యాకూబ్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తితో ఉన్నతంగా ఎదగాలి

**స్మార్ట్ కిడ్జ్ స్కూల్ స్పోర్ట్స్ మీట్‌లో సుడా చైర్మన్ బచ్చు విజయకుమారి**

**క్రీడా సంబురాల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు**

*ఖమ్మం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :*

విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ఉన్నతంగా ఎదగాలని సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ సోమవారం తెలిపారు. స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్‌ను ఆయన ప్రారంభించారు. తొలుత విద్యార్థుల గౌరవ వందనాన్ని సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, స్మార్ట్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్యలు స్వీకరించారు. క్రీడల ప్రారంభ సూచికంగా గాలిలో బెలూన్లు ఎగురవేశారు. స్పోర్ట్స్ మీట్ ప్రారంబోత్సవంలో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ మాట్లాడుతూ..... క్రీడలలో శారీరక, మానసిక దారుడ్యం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను ఎదగాలని కోరారు. స్మార్ట్ కిడ్జ పాఠశాల విద్యార్థులను అన్ని అంశాలలో తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. పాఠశ్యాల కరస్పాండెంటన చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ..... తమ పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సైన్స్ ఎక్స్పో, ఒలింపియాడ్‌లు, పర్వదిన ఉత్సవాలు తదితర అన్ని అంశాలలో ఎదిగేలా ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ విజయకుమారి, పీఈటి క్రాంతికిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ అంశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ కోకో, రన్నింగ్, మ్యూజికర్ చైర్, హర్డిల్స్, స్పూన్ లెమన్, గెమ్స్, టెన్నికాయిడ్, షటిల్ తదడితర వివిధ రకాల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం వరకు ఈ పోటీలను నిర్వహించిన అనంతరం నగర మేయర్ పూనుకొల్లు నీరజ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు.

## పోడు భూముల పట్టాల జారీకి చర్యలు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

*ఖమ్మం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :*



పోడు భూముల పట్టాల జారీకి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐడీఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహాశీల్దార్‌లు, ఎంపీడీవోలు, ఎఫ్ఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోడు భూముల పట్టాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పోడు భూమయుల పట్టాల విషయమై ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ధరఖాస్తుల క్షేత్ర పరిశీలనచేసి, సర్వే ప్రక్రియ పూర్తి చేసేందుకు కలెక్టర్ అధికారులను అభినందించారు. పట్టాలపై ఇంటిపేరు పేర్లలో ఒత్తులు, పొల్లులు, అచ్చు తప్పులు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. సింగరేణి, సత్తుపల్లి, కొణిజర్ల, కామేపల్లి, పెనుబల్లి, రఘునాథపాలెం మండలాల్లో ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాల జారీ చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జడ్పీ సీఈవో వివి అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, అధికారులు తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాహితి కళాశాల వార్షికోత్సవ వేడుకలు

*ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :*




. స్థానిక బుర్హాన్ పురంలోని సాహితి జూనియర్ కాలేజి 7వ వార్షికోత్సవ వేడుకలు ఐఎంఎ పంక్షన్‌హాల్‌లో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె రవిబాబు తొలుత జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ స్వాగతతోపన్యాసంతో విద్యాసంవత్సరంలో సాధించిన ప్రగతి నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రవిబాబు మాట్లాడుతూ..... విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని, చదువుతో పాటు క్రీడలు ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తమములుగా తయారు చేయటానికి లెక్చరర్స్, యాజమాన్యం పాటుపడాలని, సాంకేతిక రంగంలో వస్తున్నా విప్లవత్మాకమైన మార్పులకు అనుగుణంగా ఆధునాతన పద్దతులను అవలంభించి విద్యాబుద్దులు నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చర్మన్ కామసాని నాగేశ్వరరావు, సెక్రటరీ యరగాని శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, డైరెక్టర్ కొండ వెంకన్న, డైరెక్టర్ నిమ్మకాయల తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*చుంచుపల్లి, ఫిబ్రవరి 13 - (ప్రభాతవార్త):* మండల పరిధిలోని రామాంజనేయకాలనీలో రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి ఫ్లెక్సీలు తొలగించిన ప్రాంతాన్ని సందర్శించారు. మండల పరిధిలోని రామాంజనేయకాలనీలో సర్వే నంబర్ 137/3ఆ/2, 137/3ఆ/1/1లో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీవోలు సదరు ప్రాంతాన్ని సందర్శించి అక్రమ వెంచర్‌లో ఏ విధమైన అమ్మకాలు, కొనుగోలు చేయరాదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా వెంచర్ వేసిన ప్రభుత్వ టీచర్ మరికొంత మంది కలిసి ఫ్లెక్సీలను తొలగించారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, సందేల సందీప్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.






## ఫుట్‌బాల్ పోటీల్లో కేటీపీఎస్ జట్టుకు ప్రథమ బహుమతి

*పాల్వంచ, ఫిబ్రవరి 13 - (ప్రభాతవార్త):*



ఇటీవల ఆర్‌టీఎస్ రామగుండంలో టీఎస్‌జెన్కో నిర్వహించిన స్టేట్ ఇంటర్ ప్రాజెక్ట్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్వంచ కేటీపీఎస్ 5,6 దశల జట్టు క్రీడాకారులు ఘన విజయం సాధించి ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం 5,6 దశల సీఈ ఎం.ప్రభాకర్‌రావు క్రీడాకారులు పవన్, రవి, చంద్రమోహన్, కిరణ్, వెంకట్, శివ, మురళి, నయీం, మజ్జిర్, సాంబశివారెడినడ, నరేష్, రఘులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ, యాక్టింగ్ ఎస్ఈ సివిల్ మోక్షవీర్, డీజీఎం వెంకటేశ్వర్లు, శ్రీనివాసమూర్తి, రాధాకృష్ణ, వీరస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం కళ్యాణానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలకు ఆహ్వానం

*ములకలపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త :*



నూతనంగా ములకలపల్లిలో నిర్మించిన శివాలయంలో ఈనెల 17 నుంచి 19వ తేదీవరకు జరిగే జాతర మహోత్సవం, కళ్యాణ వేడుకకు అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లులకు ఆలయకమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్ ఆలయకమిటీ పాలకవర్గ సభ్యులు పువ్వాళ్ల మంగపతి, కొమరయ్య, అమర్‌నాథ్, శెనగపాటి సీతారాములు, పుష్పాల చందర్‌రావు, మోరంపూడి అప్పారావు, రాజారావులతో కలిసి సోమవారం వేర్వేరుగా ఆహ్వానపత్రాలు అందించి వారిని కళ్యాణానికి ఆహ్వానించారు.

## అదాని స్టాక్స్ కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ జరిపించాలి

*జూలూరుపాడు, ఫిబ్రవరి 13 - (ప్రభాతవార్త):*



ఎల్ఐసీ, ఎస్‌బీఐ బ్యాంకుల నరుంచి కోట్ల రూపాయల రుణాలు తీసుకున్న అదానీ స్టాక్స్ కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ జరిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఎదుట సీపీఐ నాయకులు ధర్నా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతాంగ వ్యతిరేక కార్పోరేట్ అనుకూల బడ్జెట్‌ను నిరసిస్తూ అదానీ వ్యవహారానికి సంబంధించి జేపీసీ వేసి విచారణ జరిపించాలని కోరారు. దేశ ఆర్థిక వనయవస్థకు కుదేలు చేసి అపర సంపన్నుడిగా ఎదిగిన అదాని వెనుక మోదీ హస్తం ఉందని ఆరోపించారు. అదానీ ఆస్తులకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ జరిపేంత వరకు సీపీఐ పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా, చింత స్వరాజ్‌రావు, గార్లపాటి వీరభద్రం, ఎస్‌కే చాంద్‌పాషా, ఎల్లంకి మధు, అఖిల్, సీతయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు

*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - (ప్రభాతవార్త):* పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్రలో కొత్తగూడెం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్‌కుమార్ పాల్గొన్నారు. పినపాక నియోజకవర్గంలో హాత్‌సే హాత్ జోడో యాత్ర జరుగుతోంది. ఇందులో భాగంగా ఆయన రేవంత్‌రెడ్డితో కలిసి మణుగూరు వరకు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 13 - (ప్రభాతవార్త):* మండలంలోని హేమచంద్రాపురం, చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు, కవర్స్, హాల్ టిక్కెట్ కవర్స్, స్కేల్ వంటి ఐదు రకాల కిట్లను అందించారు. ట్రస్టు చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు పిలుపు మేరకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, రమేష్, జోగారావు, కేశవపట్నం, శ్రీనివాసరావు, ఎన్. శ్రీనివాసరావు, సామాజిక వేత్త కడవెండి వేణుగోపాల్, పాపారావు, హెచ్ మాస్టర్లు లీలా, వసంత లక్ష్మీ పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమస్యలపై జీఎంతో చర్చించిన రజాక్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - (ప్రభాతవార్త):* వైద్య సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. ఏరియా జీఎం జక్కం రమేష్‌ను కలిసి వినతి పత్రం అందించారు. రుద్రంపూర్ డిస్పెన్సరీలోని వైద్య సిబ్బందికి సంబంధించిన వివిధ రకాల సమస్యలపై చర్చించారు. రుద్రంపూర్ డిస్పెన్సరీలో కార్మికులు, వారి కుటుంబ సభ్యుల శ్రేయస్సు దృష్ట్యా 24 గంటల వైద్య సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని, వైద్య సిబ్బంది అందరికీ ప్లేడేలు, పీహెచ్‌డీ డ్యూటీలు కల్పించాలని కోరారు.

## పోడుసాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలి

*జూలూరుపాడు, ఫిబ్రవరి 13 - (ప్రభాతవార్త):* మండలంలో పోడు భూమి సాగులో ఉన్న ప్రతీ ఒక్కరికి పోడు పట్టాలు ఇవ్వాలని కొమరంభీం ఫౌండేషన్ మండల కమిటీ నాయకులు కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఆదివాసుల కోసం ఒక ఎకరం స్థలంలో కొమరం భీం కమ్యూనిటీ హాల్ కట్టించాలని, ఆదివాసీలు అందరికీ ఎటువంటి శరతులు లేకుండా ప్రతీ ఒక్క ఆదివాసీ కుటుంబానికి రూ.10 లక్షలు ఆదివాసీ బంధు ఇవ్వాలని, ఇండ్లులేని ఆదివాసీ నిరుపేదలకు రూ.8 లక్షలు కేటాయించి ఇండ్లు ఇవ్వాలని, ఆదివాసీ ఇంటి ఇలవేల్పులకు ప్రతీ గ్రామంలో స్థలం కేటాయించి రూ.30 లక్షలతో గుడి కట్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల్లం నరసింహారావు దొర, బచ్చల లక్ష్మయ్య, తెల్లం మహేష్, బచ్చల రాంబాబు, ముల్కం వీరభద్రం, ఈసాల ఎర్రయ్య, అశోక్‌లు పాల్గొన్నారు.



# ఈ నెల 27న జరిగే జనరల్ కౌన్సిల్‌ను విజయవంతం చేయండి




*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - (ప్రభాతవార్త):* ఈ నెల 27వ తేదీన మోరంపల్లిబంజరలో జరిగే జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమర్ అన్నారు. కొత్తగూడెంలోని ఇఫ్టూ కార్యాలయంలో ఏఐకేఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా నాయకుడు కందగట్ల సురేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉమర్ మాట్లాడుతూ... అటవీ హకుకనకల చట్టం 2006 ద్వారా 13.5.2005 వరకు పోడు భూములపై ఆదివాసీలకు చట్టబద్ధ హక్కు లభించిందని, ఇది, ఎవరి దయాదాక్షణాలపై ఆధారపడిన హక్కు కాదని, చట్టం కేవలం ఆదివాసీలకు షెడ్యూల్ ప్రాంతాలకు మాత్రమే, కాక దేశంలో అన్ని అటవీ ప్రాంతాలకు వర్తించడం అన్నారు. వాల్మీకి, బోయ, మధురాలలో వివిధ తరగతులతో పాటు గొత్తికోయలను కూడా షెడ్యూల్ తెగలలో చేర్చాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేయాలన్నారు. బంజారాలు కొత్తగా చేరే తెగలు, జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచి చేర్చిన తేదీ నుంచి దామాషాలో అస్సా ఫార్ములాను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జకునకల రాంబాబు, వల్లోజు రమేష్, జావాజ్ నరసింహారావు, సంజీవరావు, దానేలు, గౌస్, భుజంగరెడినడ, రామయ్యలు పాల్గొన్నారు.




# కేసిఆర్ నిరంకుశ పాలనతో గోష

## -బిజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు (ములుగు జిల్లా ఇంచార్జ్) బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



సారపాక, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండలంలోని సారపాక శక్తి కేంద్రంలో సోమవారం శక్తి కేంద్ర ఇంచార్జ్ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సారపాక సెంటర్ నందు కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ .. కేసిఆర్ తన పాలనలో ఒక్క అబద్ధం ఆడినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని తెలిపారు. అసలు కేసిఆర్ 8 ఏళ్ళపాలనలో ఒక్క నిజమైనా మాట్లాడారా అని విమర్శించారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రధాని నరేంద్రమోడీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఉచితంగా రేషన్, కరోనా వ్యాక్సినలతో పాటు, ఇంటి నిర్మాణం కొరకు నిధులు విడుదల, గ్రామపంచాయతీ అభివృద్ధికి మంచి వర్ణ ప్రణాళికల ద్వారా నిధులు విడుదల చేస్తే దారి మళ్ళించి అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుందన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ, గిరిజన బంధు, 12 రిజర్వేషన్, డబుల్‌బెడ్‌రూంలు, కేజీ టూ పీజీ విద్య, నిరుద్యోగభృతి వంటి ఎన్నో హామీలను తుంగలో తొక్కిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బీరకా సాయిశ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాంనాయక్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు గుగులోతు బాలునాయక్, మొరంపల్లి బంజర సర్పంచ్ భూక్య దివ్యశ్రీ, బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు భూక్య వెంకటేశ్వర్లు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మహిళా మండల ప్రధాన కార్యదర్శి వినోద్‌నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు అనిత, ఓబీసీ జే.అధ్యక్షుడు వెలిశెట్టి రామారావు, పిచ్చయ్యనాయుడు, బిజ్జం వెంకటరెడ్డి, బిజేపీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడికి బోరు వితరణ

## -కైపు నల్లపిచ్చిరెడ్డి జ్ఞాపకార్ధంగా ఏర్పాటు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మొరంపల్లి బంజరు గ్రామంలో గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద అదే గ్రామానికి చెందిన కైపు నల్ల పిచ్చిరెడ్డి జ్ఞాపకార్ధంగా వారి కుటుంబసభ్యులకు బోరు వేయించి భక్తులకు మంచినీటి దాహాన్ని తీరార్చు. సుమారు రూ.80వేల వరకు ఖర్చు చేసి భక్తులకు అండగా నిలబడేందుకు వారి కుటుంబసభ్యులు బోర్‌ను ఏర్పాటు చేయడంపై గ్రామపంచాయతీ ప్రజలు అభినందించారు. సోమవారం సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ, ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి బోరును ప్రారంభించారు. ఆలయ అభివృద్ధిలో భాగాస్వాములైన నల్లపిచ్చిరెడ్డి కుటుంబసభ్యులు ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో బోరును ఏర్పాటు చేసి భక్తులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కైపు కొండమ్మ, గ్రామస్తులు మూల వెంకట్రామిరెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డిలు, వేముల సురేష్, పుట్టి రాజేష్, మారం బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీ.ఐ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




మహాశివరాత్రి సంరద్భంగా మండల పరిధిలోని మోతే పట్టినగర్, మోతిగడ్డ వీరభద్రస్వామి దేవాలయం నందు జరుగు జాతర ఏర్పాట్లను పాల్వంచ సీ.ఐ నాగరాజు, స్థానిక ఎస్సై సంతోష్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. జాతరకు రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, దేవాలయం కార్యనిర్వహణాధికారి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన నేత్రవైద్యశిభిరం

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త :

భద్రాచలంలోని పాత ఎల్ఐసీ రోడ్డులో గల ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ శరత్ మ్యాక్సివిజన్ ఐ ఆసుపత్రి వైద్యులతో హెల్త్ కార్డు కలిగిన వారికి కంటి పరీక్షలు నిర్వహించి కేటారాక్ట్ కలిగిన వారిని గుర్తించి వారిని సోమవారం వ్యానులలో తీసుకువెళుతున్నారని ఆల్‌పెన్షన్ భద్రాచలం డివిజన్ కమిటీ అద్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్‌వీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రికి తీసుకెళ్లిన వారిని ఉచిత రవాణా, వసతి, భోజన సౌకర్యం, మందులు ఉచితంగా మందులు పంపిణీ చేయబడుతాయని అన్నారు. ఈ వైద్యపరీక్షలు నిర్వహించిన వారిలో వైద్యులు ప్రవీణ్, సురేష్, ఆమోఘ్ తదితరులు పాల్గొన్నారు.




# నిమ్మల రమణారావు ప్రోత్సాహం

## -క్రికెట్ క్రీడాకారులకు రూ.50వేల ఆర్థిక సహాయం

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త :



భద్రాచలానికి చెందిన జిమ్ శిక్షకుడు నాగరాజు ఇద్దరు కుమారులు గురు విద్వాన్, హ్రిషి క్రికెట్ ఆటలో మంచి ప్రతిభను కనపరుస్తూ కోచ్ సుబ్రహ్మణ్యం సారధ్యంలో ఇప్పటికే అండర్ 16 ఆటలో మంచి ప్రతిభను కనపరిచారు. వీరి ప్రతిభను గుర్తించిన ఐటీసీ పీఎస్‌పీడీలో 42 సంవత్సరాలు పనిచేసి విశ్రాంతి ఉద్యోగి నిమ్మల రమణారావు, పద్మావతి దంపతులు క్రీడలను మరింత ప్రోత్సహించాలనే సంకల్పంతో ఇరువురికి ఆర్థిక సహాయం చేయాలని భావించి సోమవారం తన నివాసానికి పిలిపించి రూ.50వేల నగదును పట్టణ ప్రముఖులు సంఘ సేవకులు లయన్ గాదె మాధవరెడ్డి చేతులమీదుగా అందించారు. క్రికెట్ క్రీడాకారులు భవిష్యత్తులో అండర్ -19 ప్రపంచ కప్‌లో ఆడి దేశానికి వన్నె తేవాలని వారిని ఆశీర్వదించారు. నిమ్మల రమణరావు ఐటీసీ పీఎస్‌పీడీలో 35 సంవత్సరాల పాటు స్పోర్ట్స్ కమిటీకి సెక్రటరిగా పనిచేశారు. వీరికి క్రికెట్ ఆడే వారంటే అమితమైన ఇష్టం. అందుకే వీరికి రూ.50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ ప్రముఖులు, ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చింతల వినోద్‌కుమార్, శిక్షకుడు సుబ్రహ్మణ్యం, ఐటీసీ రిటైర్మెంట్ ఉద్యోగి భరతచారి, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి -సీ.ఐ నాగరాజు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిధిలని ఇరవెండి గ్రామంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాళ్లూరి భారతదేవీ జ్ఞాపకార్ధంగా 9.02.2023వ తేదీ నుండి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ క్రమంలో సోమవారం ఇరవెండి గ్రామంలో సీ.ఐ నాగరాజు ఆట ఆడి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగరాజు మాట్లాడుతూ .. క్రీడాలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పీ.సంతోష్, రమణారెడ్డి, అదేవిధంగా సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, బూర్గంపహాడ్ మండల సీనియర్ క్రీడాకారులు, మందా ప్రసాద్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఆ జ్ఞాపకాలన్ని మధురాతి మధురం

## -దుమ్ముగూడెంలో కలిసిన పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

చిన్నతనంలో దుమ్ముగూడెం గ్రామంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు శ్రీముత్యాలమ్మ జాతర సందర్భంగా సోమవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించి ఆనాటి జ్ఞాపకాలన్ని నెమరి వేసుకుంటూ మధుర స్మృతులతో ఆనందంగా గడిపారు. 1966-1969 మధ్యలని పూర్వవిద్యార్థులు దుమ్ముగూడెం గ్రామంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థులందరూ శ్రీముత్యాలమ్మవారి నూతన కళ్యాణ మండపంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఆనాటి బాల్య స్మృతులు గుర్తుచేసుకుంటూ ఆనాటి సంఘటనలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు. ఇటీవల కాలంలో ఆ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం వారందరూ కలిసి శ్రీముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కిలిమి ఈశ్వర్‌రెడ్డి, ఎస్.వీ.సత్యనారాయణరెడ్డి, ఎంపీవీ రమణారెడ్డి, అప్పారావు, ఆంజనేయవర్మ, నాగేశ్వరరావు, బైరెడ్డి సూర్యనారాయణ, భూషణరావు, ఎన్‌టీకే కుమార్, జ్యోతి, హేమలత, నానాజీ, తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఇంటిగ్రేడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను సందర్శన

### మేయర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి



**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** ఖమ్మం ఏసీపీ ఆఫీస్ ప్రక్కన నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటేడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను మేయర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభిలు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్, కెటీరామారావుల సహకారంతో మన మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్ సారథ్యంలో సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోడ్లపై తోపుదు బండ్లు పెట్టి అమ్మకాలు జరిపే ప్రజలకు ప్రయాణాకులకు ఇబ్బంది కలిగించకూడదని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న రైతు మార్కెట్‌ను ఖమ్మం ఏసీపీ ఆఫీస్ ప్రక్కను నూతనంగా నిర్మించిన ఇంటిగ్రెటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లోకి తరలించారు. తాజా కూరగాయలు, మాంసాహారాలు, పూలు, పండ్లు ఇక్కడ ఖమ్మం నగర ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఒకేచోట ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ మార్కెట్‌లో దాదాపు 90షాప్‌లలో 130మంది రైతులు వారి సొంతంగా పండించకున్న పంటను ఇక్కడ అమ్ముకోవడం జరుగుతుంది. వాటితో పాటు పండ్లు, పూల పాపులు ఏర్పాటు చేశారు. మీవసీహిరవ 30షాపులు ఏర్పాటు చేశారు. నగర ప్రజలందరు సద్వినియోగంచేసుకోవాలని, ప్రజల సౌకర్యం, రైతుల సౌకర్యం కోసం అన్ని సదుపాయాలును ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి మార్కెట్ శాఖను అందజేశారు. రాష్ట్రంలోనే 2వ అతిపెద్ద వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌గా ఖమ్మం మార్కెట్ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు డిఈ స్వరూపరాణి, నవ్య జ్యోతి, ఆర్వో శ్రీనివాస్, మార్కెట్ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.




## శోభన్‌కు శ్రద్ధాంజలి

### మేయర్ నీరజ

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :**



స్థానిక 18వ డివిజన్‌కు చెందిన దేవవరపు శోభన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ముఖ్య నాయకుడు గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో ఆదివారం మరణించారు. ఈ సందర్భంగా వారి సార్థియాదేహానికి సోమవారం ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మీమనోహర్‌రావు, 23వ డివిజన్ కార్పొరేటర్ ఎస్‌కె మగ్బుల్, కొలనుపాక శ్రీనివాసరావు, 1టౌన్ మహిళా కన్వీనర్ కొనుపాక రమాదేవి, డివిజన్ అధ్యక్షుడు బండారు శ్రీనివాసరావు, పసుపులేటి వెంటకేశ్వరరావు, బెనర్జీ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారి జాతరలో ఉజిడి బండి ఊరేగింపు

### -జాతర రోజు ముత్యాలమ్మ రోజు పోటెత్తిన భక్తజనం

### -మంగళవారంతో ముగుస్తున్న అమ్మవారి జాతర

**దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :** దుమ్ముగూడెం గ్రామంలో వైభవంగా జరుగుతున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర సోమవారం 8వ రోజుకు చేరుకుంది. తరతరాలుగా వెలసిన గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవాలు ఈ నెల 6వ తేదీ నుండి దుమ్ముగూడెం గ్రామంలో ప్రారంభమయ్యాయి. 9 రోజుల పాటు జరిగే అమ్మవారి జాతర ఈ నెల 14వ తేదీ మంగళవారంతో ముగుస్తుంది. జాతర 8వ రోజు అమ్మవారిని దర్శించుకునేందుకు దుమ్ముగూడెం గ్రామానికి జనం పోటెత్తారు. సోమవారం అమ్మవారికి ఉదయం అలంకరణ వెంకటాపురం వాస్తవ్యులు వేముల ప్రభాకర్‌రావు, ఆదిలక్ష్మి దంపతులు, మధ్యాహ్నం అలంకరణ భద్రాచలం వాస్తవ్యులు దొడ్డిపట్ల కోటి వీరనాగయ్య, రామలక్ష్మి దంపతులు సాయంత్రం అలంకరణ కాకినాడ వాస్తవ్యులు, చేపురోలు వీరరాఘవరావు, లక్ష్మీదంపతులు వారి కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రములు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి దేవాలయం వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విజయనగరం జిల్లా కొర్లంకు చెందిన శ్రీదేవీడ్రామా కంపెనీ పల్సర్‌బైక్ సినీ సింగర్ రమణా బృందం వారిచే రేలా రేలా సినీ ఫోక్ సాంగ్ కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది.



**-ఉజిడి బండి ఊరేగింపు**

అమ్మవారి జాతరలో 8 వరోజు సోమవారం రాత్రి 12 గంటల నుండి దుమ్ముగూడెంకు చెందిన బర్రి వెంకటరాజు జ్ఞాపకార్థం వారి కుమారులు తయారు చేసిన ఉజిడి బండి ఊరేగింపు కార్యక్రమం దేవాలయం నుండి ప్రత్యేక పూజలు, నృత్యాలతో గ్రామంలోకి బయలుదేరింది. గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి గ్రామశివారులోకి ఉజిడి బండిని తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.

**-మంగళవారంతో ముగియనున్న జాతర**

ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి దుమ్ముగూడెం గ్రామంలో జరిగే శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర ఈ నెల 6 నుండి ప్రారంభమై మంగళవారంతో అనగా 14వ తేదీన ముగుస్తుంది. జాతర చివరి రోజు అమ్మవారి ప్రతి రూపాలైన గరగల తృతీయ ఊరేగింపు కార్యక్రమం అంగరంగవైభవంగా జరగనుంది. ఊరేగింపులో విచిత్ర వేషధారణలు, డప్పు వాయిద్యాలు, విచిత్ర వేషధారణలతో బాణసంచాలతో కాళీమాత సెట్టింగ్, కింగ్‌కాంగ్, రాక్షసి బొమ్మలు, కోలాటాలు తదితర కార్యక్రమాలతో ఆశేష ప్రజల నడుమ ఊరేగింపు కార్యక్రమం జరగనుంది. అమ్మవారి జాతర చివరి రోజున అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడోయాత్రగా విజయవంతం చేయండి

### -డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య

**భద్రాచలం, (ప్రభాతవార్త) :** ఏఐసీసీ ముఖ్య నాయకులు రాహుల్‌గాంధీ దేశ ప్రజల ఐక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేసినటువంటి జోడో యాత్ర విజయ సారాంశాన్ని రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరే విధంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించి ఆ యాత్ర భద్రాచలంలో ప్రవేశిస్తున్న సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య తన క్యాంపు కార్యాలయంలో సోమవారం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ల నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, టీపీసీసీ జనరల్ సెక్రటరి నత్తు మల్లేష్ మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆధ్వర్యంలో సుమారు 20వేల మంది కాంగ్రెస్ కార్యకర్తలు హాజరుకానున్నారని, వీరితో పాటుగా భద్రాచలం ప్రాంత ప్రజలు, రైతు సంఘం నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొలిశెట్టి రంగారావు, తాండ్ర నరసింహారావు, అడబాల వెంకటేశ్వరరావు, బలుసు నాగసతీష్, బంధం శ్రీనివాస్‌గౌడ్, సరెళ్ళ వెంకటేష్, ధారా తరుణ్‌మిత్ర, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, పంధాల సరిత, తుమ్మల రాణి, ఎస్కే హసీనా, కుమారి, విజయ, గైరీ తదితరులు పాల్గొన్నారు.



## బిజేపి ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్


**దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :**



దుమ్ముగూడెం మండల బిజేపి ఆధ్వర్యంలో మండల పరిధిలోని నడికుడి గ్రామ వద్ద బూత్ నెంబర్ 121,122,124 నందు స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. బిజేపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శక్తి కేంద్ర ఇంచార్జ్ కాక రాంబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రతి గడప గడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలను వాళ్లకు వివరిస్తూ దేశ రక్షణ ధర్మం కొరకు భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని, ప్రజలకు వివరించారు. రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు చెరుకూరి సతీష్‌కుమార్, మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్, ప్రధాన కార్యదర్శి కుర్సం వసంతరావు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తెల్లం చలపతి, మండల ఉపాధ్యక్షులు అపకా శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు అపకా నాగరాజు, సున్నం విద్యాసాగర్, మోర్చా యువ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, కారం రాజేష్, కాటిబోయిన శ్రీను, చంటి, కారం నరేష్, తెల్లం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో కళాకారులు

**భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని కళాకారులు విజయనగరం జిల్లా శ్రీదేవి డ్రామా కంపెనీ పల్సర్ బైక్ సినీ సింగర్ రమణ,వారి బృందం వారిచే రేలా రేలా సినీ ఫోక్ సాంగ్స్ శ్రీదేవి డ్రామా కంపెనీ ఫ్రేం పల్సర్‌బైక్ ఝాన్సీ, రమేష్ మాస్టర్ ఆధ్వర్యంలో బాలు రైడర్స్ అనే డ్యాన్స్ హంగామా,గాయకుడు వారు సోమవారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు దేవస్థానం ప్రాంగణంలోని శ్రీలక్ష్మీతా యారమ్మ వారి సన్నిధిలో శాలువాలతో సత్కరించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. కాగా ముందుగా వీరికి భద్రాచలం వాస్తవ్యుడు కొండపల్లి నవీన్‌కుమార్ ఘనస్వాగతం పలికారు.






## అమ్మా నాన్న వృద్ధాశ్రమం, బాలవెలుగులో అన్నాదానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:*



మండలంలోని అమ్మానాన్న వృద్ధాశ్రమం, బాలవెలుగు పాఠశాలలో డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య జన్మదిన వేడుకల్లో భాగంగా సోమవారం ఆయన అభిమానులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి అనంతరం అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వైస్ ఎంపీపీ కేవీ రావు, ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్, సాయి, రాజేష్, సురేష్, చింతల కృష్ణ, రాజు, శ్వేతన్, హరి, ఆర్‌కే రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని కలిసిన రెడ్డి సమాఖ్య నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:*



తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు సోమవారం అశ్వాపురంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన హత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా పినపాక నియోజకవర్గంలోకి విచ్చేసిన సందర్భంగా మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ముల్లంగి శివారెడ్డి, ఆలేటి అశోక్‌రెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, కత్తెరపు బ్రహ్మారెడ్డి, సురేందర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, సరెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు మేలు

**-భిన్నాభిప్రాయాలు ఉన్న ఏకాభిప్రాయంతో ముందుకు**

**-డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

**-బీజేపీ , బీఆర్ఎస్‌లపై చార్జిషీట్ కరపత్రాలు విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:*

వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయమని, రాన్నున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే మేలు జరుగుతుందని డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. ఆయన సోమవారం పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం, మణుగూరు మండలాల్లో జరిగిన టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హత్ సే హాత్ జోడో పాదయాత్రలో పాల్గొని మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. దేశంలో సోనియమ్మ రాజ్యం రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. భిన్న అభిప్రాయాలు ఉన్న ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు కమిషన్ల కాంతరారావుగా మారారని అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన పూర్తిగా అన్నిరంగాల్లో, అన్ని శాఖల్లో విఫలమై పోయిందన్నారు. ఎక్కడా కూడా అభివృద్ధి పనులు జరగడం లేదని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పాలనపై విసిగివేసారి పోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పాలనపై కాంగ్రెస్ పార్టీ రూపొందించిన చార్జిషీట్ విడుదల చేశారు. విలేకరుల సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మల్లు రవి, ఎడవెల్లి కృష్ణ, విజయరామారావు, చందా లింగయ్యదొర, డాక్టర్ చందా సంతోష్‌కుమార్, పొలిబోయిన శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి హాత్‌సే హాత్ జోడో యాత్రకు అనూహ్యస్పందన

*అశ్వాపురం,ఫిబ్రవరి13,ప్రభాతవార్త.*

టిపిసిసి అధ్యక్షులు,మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి చేపడుతున్న హాత్ సే హాత్ జోడో యాత్రకు మండలంలో ప్రజలనుండి అనూహ్యస్పందన లభించింది. ఆదివారం రాత్రి బసచేసిన ప్రాంతం నుండి స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలతో సోమవారం ఉదయం పదిగంటలకు కొమ్మునృత్య కళాకారుల డప్పు వాయిద్యాలతో ప్రారంభమైన కాలినడక ప్రజలకు అభివాదం చేస్తూ,ప్రజల సమస్యల



వినతులను స్వీకరిస్తూ,అశ్వాపురం సెంటర్లో రోడ్డుప్రక్కన హోటల్ నడుపుకునే వారితో కూర్చొని వారి కష్టాల సుఖాలగురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడినుండి జగ్గారం చేరుకోగా చిన్నారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. జగ్గారంలోని ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులతో మాట్లాడారు. ఆశ్రమానికి త్రాగునీటి బోరుకు ఆర్థికసాయం అందజేస్తానని హామీ ఇచ్చి,వృద్ధులకు మధ్యాహ్నం భోజన వసతులకు ఏర్పాట్లు చేయించారు.అక్కడినుండి పాదయాత్ర మిట్టగూడెం మీదుగా తోగ్గూడెంలో మణుగూరు మండలంలోకి ప్రవేశించింది.యాత్రలో మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర,ధనసరి సూర్య,పోలెబోయిన శ్రీవాణి,గాదె కేశవరెడ్డి,బట్టా విజయ్‌గాంధీ,బట్టా సత్యనారాయణ, ఓరుగంటి బిక్షమయ్య,వందలాదిగా యూత్ నాయకులు పాల్గొన్నారు.



**యాత్రకు సీపీఐ మద్దతు :**

రేవంత్‌రెడ్డి చేపడుతున్న హాత్ సే హాత్ జోడో యాత్రకు సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు,మండల కార్యదర్శి అనంతనేని సురేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పార్టీజెండాలతో మద్దతు తెలుపుతూ అశ్వాపురం వరకు పాదయాత్రలో పాల్గొన్నారు.

# ఓటేసీ గెలిపిస్తే నలుగురికి సాయం చేయలే

**-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు**

**-విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం**

*కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

40 ఏండ్లు ఓటేసీ గెలిపిస్తే నలుగురికి సాయం చేయలేదని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాల, ప్రభుత్వ ఐటిఐ కళశాలల విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజన వసతి కార్యాక్రమాన్ని పుట్ట మధు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 75ఏండ్ల స్వాతంత్ర్యం తరువాత ఆకలితో అలమటించడానికి గత పాలకులే కారణమని అన్నారు. విద్యార్థులకు ఆకలి తీర్చే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే అనేక పదవులు పొంది ఆస్తులు సంపాదించుకొని అమెరికాలో కూడబెట్టుకున్నారని ఆరోపించారు. ఎక్కడ ఆకలి ఉంటుందో అక్కడ పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు ఉంటాయని తెలిపారు. ఎన్నికలు వస్తున్నాయంటే నోట్ల కట్టలతో దిగుతారని దుయ్యబట్టారు. కేవలం వారికి ఓట్లు మాత్రమే కావాలని, ప్రజల కష్టాలు, కన్నీళ్లు అవసరం లేదన్నారు. భావితరానికి బంగారు బాటలు వేసే యువత గొప్పగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, మన కోసం ఎవరు పాటుపడుతున్నారు, మన ఓట్ల కోసం ఎవరూ



పాకులాడుతున్నారె గుర్తించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, ఉపాధ్యఓఉలు ఊర వెంకటేశ్వర రావు, గాలి సదువలి, సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి చౌదరి, స్వప్న, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సదువలి, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, సీనియర్ నాయకులు దబ్బెట రాజేష్, డోలి అర్జయ్యా, లక్ష్మారెడ్డి, కొండగోర్ల వెంకటస్వామి, జక్కు శ్రావణ్, బాసాని రవి, రాజేష్, శ్యామ్, రజిని కుమార్, రాజకర్, తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ చైర్మనే టార్గెట్..!!

- మంత్రి, విప్‌లకు అసమ్మతి కౌన్సిలర్ల లేఖ
- పక్క జిల్లా అధ్యక్షుడి పెత్తనం ఏంటని ప్రశ్న
- చీకటి ఒప్పందంతోనే పెత్తనం అంటున్న కౌన్సిలర్లు
- వ్యక్తులు ముఖ్యం కాదంటూ వ్యక్తికే ఎందుకు అండ అని ప్రశ్న..?



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు మున్సిపల్ చైర్మనే టార్గెట్‌గా అసమ్మతి కౌన్సిలర్లు రంకెలేస్తున్నారు. పది రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం పత్రం అందజేశాక అజ్ఞాతంలోకి వెళ్లిన అసమ్మతి కౌన్సిలర్లు ఇప్పుడు స్వరం పెంచారు. ఒక వ్యక్తి కోసం 18 మంది కౌన్సిలర్లను దూరం చేస్తున్నారంటూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావులకు లేఖలు రాసినట్లు ప్రకటించారు. గత సంవత్సరం నుంచి మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటశ్వరరావు చేస్తున్న అక్రమాలు, అవమానాలు, అహంకారం భరించలేక ఎవరికి చెప్పాలో తెలియక ఆందోళన చెందుతుంటే ఎవరూ పట్టించుకోక పోగా తాము డబ్బులకు అమ్ముడు పోయామని నిందలు వేస్తూ పబ్బం గడుపుతున్నారని విన్నవించారు. ఈ సందర్భంగా అసమ్మతి కౌన్సిలర్లు, మంత్రికి, విప్‌కు సూటి ప్రశ్నవేశారు. ఎమ్మెల్సీ తాతా మధు ఇల్లెందు తన అత్తగారి ఊరా, ఇక్కడ చదువుకున్నారా, ఆయన గ్రామానికి ఇల్లెందు దగ్గరగా ఉందా, కనీసం బీఆర్ఎస్‌కు తమకు జిల్లా అధ్యక్షుడు కూడా కాదని, ఇక్కడ ఉన్న ప్రజలతో, నాయకులతో ఆయనకు ఏ సంబంధాలు లేవని తెలిపారు. ఆయన చెప్పితే 10 ఓట్లు కూడా పడలేదని, ఆయన తన సామాజిక వర్గానికి చెందిన చైర్మన్‌తో చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీకి, చైర్మన్‌కు మధ్య ఏ సంబంధం ఉందని ప్రశ్నించారు. ఒక్క వ్యక్తి కోసం 18 మంది కౌన్సిలర్లను దూరం చేయడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యేకు వారే నష్టం జరిపే విధంగా ఉందని వారంటున్నారు. పార్టీని రక్షించాలంటే మున్సిపల్ చైర్మన్‌తో రాజీనామా చేయించాలని, లేదంటే చీకటి ఒప్పందం నిజమని ప్రజలు నమ్ముతారని అల్టిమేటం జారీ చేశారు. అవిశ్వాసం చేసిన తమపై ఎలాంటి చర్యలు తీసుకున్నా, మూకుమ్మడి రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. దీనితో ఇల్లెందు రాజకీయం ఎటు మారుతుందో, ఎటు తిరుగుతుందో ప్రశ్నార్థకంగా మారింది.

## మెరిట్ స్కాలర్‌షిప్స్ కొరకు దరఖాస్తు చేసుకోండి : జీఎం




**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జీఎం కార్యాలయంలో సోమవారం జీఎం ఎం.షాలేమురాజు మాట్లాడుతూ ఏరియాలో పని చేసే అధికారులు, ఉద్యోగుల సంక్షేమంలో భ్యాగంగా వారి పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్స్ ఇవ్వనున్నట్లు జీఎం తెలిపారు. నీట్, ఎంసెట్, ఎన్ఐటీ, జెఈఈ మెయిన్స్, ఏఐఎంఎస్, బీఐటీఎస్ఏటీ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సంబంధిత విద్యా సంస్థల్లో అడ్మీషన్ పొందిన వారికి సింగరేణి సంస్థచే ప్రతి విద్యాసంవత్సరంలో మెరిట్ స్కాలర్‌షిప్ పొందేందుకు దరఖాస్తుతో పాటు ర్యాంకు కార్డు, అలాట్మెంట్ ఆర్డర్, అడ్మీషన్ కార్డు, ఫీజు చెల్లించిన రశీదు జత పరిచి ఇవ్వాలని జీఎం తెలిపారు. ఎంసెట్, నీట్‌లలో 2 వేల లోపు ర్యాంకు సాధించిన వారే దీనికి అర్హులని ఆయన వివరించారు.

# పెన్షన్ అదాలత్‌లో పలు సమస్యలు పరిష్కారం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో మాజీ ఉద్యోగుల పెన్షన్, సీఎంపీఎఫ్ సమస్యల పరిష్కారానికి స్థానిక వైసీవోఏ క్లబ్‌లో జీఎం ఎం.షాలేమురాజు అధ్యక్షతన అదాలత్‌ను సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ సీఎంపీఎఫ్ ఎం.కనకమ్మ హాజరయ్యారు. మాజీ ఉద్యోగులు తమ పెన్షన్ మరియు సీఎంపీఎఫ్ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు అసిస్టెంట్ కమీషనర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కనకమ్మ మాట్లాడుతూ ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పెన్షన్ అదాల్ కార్యక్రమం నిర్వహిస్తామని, వారి సమస్యలు తమ దృష్టి వస్తే సకాలంలో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ బి.వెంకటరామచంద్ర, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, సీనియర్ పర్సనల్ అధికారులు గుర్రం శ్రీహరి, పి.కృష్ణ, ఎంటీ పర్సనల్ సాయి స్వరూప్, సీఎంపీఎఫ్ ఇన్స్‌పెక్టర్ పి.చిరంజీవి, సిబ్బంది సీతారాములు, సులోచన, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## జేకే ఓసీలో భద్రతపై అవగాహన కార్యక్రమం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న గనులు, డిపార్ట్‌మెంట్‌లో ఫైర్ ఫైటింగ్ పరికరాలు వ్యవస్థ అనే అంశంపై పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈనెల 13 నుంచి 27 వరకు నిర్వహించే పక్షోత్సవాల్లో భాగంగా ఇల్లెందు ఏరియాలోని జేకే-5 గనిలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ పులి పూర్ణచందర్ ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలంలో క్వారీలో హెవీ ఎర్త్ మూవింగ్ మిషనరీ, ఎలక్ట్రికల్ విభాగాల్లో మంటలు సంభవించే అవకాశం ఉన్నందున వాటిని అరికట్టడానికి ప్రతి ఒక్క ఉద్యోగి విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించరాదని, తమ వ్యక్తిగత రక్షణ పరికరాలైన టోపి, బూట్లు, రేడియం జాకెట్ ధరించాలని, స్థలంలో ఏకాగ్రతతో పనిచేయాలని, మన లక్ష్యం ప్రమాద రహిత సింగరేణి అని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట ఇంజనీర్ చిన్నయ్య, ఆరెం వెంకటేశ్వర్లు, డిప్యూటీ మేనేజర్, సీనియర్ పరసన్నల్ అధికారి జి.శ్రీహరి, పిట్ కార్యదర్శి సంజీవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆదానిని వెంటనే అరెస్టు చేయాలి




**టేకులపల్లి, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం వెనుకేసుకొస్తున్న ఆదానిని వెంటనే అరెస్టు చేసి ఆయన చేసిన మోసాలను బహిర్గతం చేయాలని సీపీఐ పార్టీ భద్రాద్రి జిల్లా సమితి సభ్యులు గుగులోత్ రాంచందర్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ముందు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ సహాయ కార్యదర్శి గుగులోత్ శ్రీను, బానోత్ వీరన్న, తేజావత్ మధు, జాటోత్ సుభాష్, సతీష్, భద్రయ్య, నరేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని జిల్లా ఉపాధ్యా క్షులు లావుడ్యా రవికుమార్ చౌహాన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి ఈ నెల 15 ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతికి బడ్జెట్ నియమిస్తూ ఉత్సవాలను వారం రోజుల ముందు నుండి చేసేటట్లుగా ప్రకటించాలని అన్నారు. రాష్ట్రంలో గిరిజన బంజారా ఉద్యోగ, ఉపాధ్యాయులు లక్షల సంఖ్యలో ఉన్నారని, కాబట్టి ఆరోజును సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలోని మెయిన్‌రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1995-98 పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇల్లెందు మండలంలోని మోదుగులగూడెం సమీపంలోని మామిడితోటలో నిర్వహించిన కార్యక్రమంలో సమాచార హక్కు కమీషనర్ గుగులోత్ శంకర్‌నాయక్, సారపాక పీజీ హెచ్ రమాదేవి, ఆనాటి ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వర్లు, క్రిస్టఫర్, రాములు, గౌస్‌పాషా, శ్రీనివాసులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల్ని పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

# సంత్ సేవా లాల్ భక్తుల సౌకర్యార్థం సదుపాయాలు కల్పించాలి



**కామేపల్లి, ప్రభాతవార్త:** సేవాలాల్ మహారాజ్ భక్తులు సంత్ శ్రీ బాబుసింగ్ మహారాజ్‌ని పౌరాదేవి సంస్థానంలో జాతీయ అధ్యక్షులు, మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలవత్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి భట్టు వెంకన్న చవాణ్‌లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం సుదూర ప్రాంతాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, భారత దేశమంతటి నుండి వచ్చే భక్తులకు ఉండటానికి వసతిలేక త్రాగునీరు, మరుగుదొడ్ల సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని తగు వసతులు కల్పించాలని పౌరాదేవి సంస్థన పీఠధిపతి సంత్ శ్రీ బాబుసింగ్ మహారాజ్‌ని కోరారు. వారి వినతిని స్వీకరించిన సంత్ శ్రీ బాబుసింగ్ మహారాజ్ స్పందిస్తూ త్వరలో రూ.కోటితో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ బృందంలో బాబుసింగ్ నాయక్, ఉమి వివిధ రాష్ట్రల స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆదానిపై జెపిసి విచారణ చేయాలి:సిపిఐ




*దమ్మపేట, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):*
ఆదానిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జెపిసి) విచారణ చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తంగెళ్ళమూడి శివకృష్ణ పేర్కొన్నారు. ఈమేరకు సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద ధర్నా చేసి బ్యాంక్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం శివకృష్ణ మాట్లాడుతూ ఆదాని మోసాలను కేంద్ర ప్రభుత్వం వెనకేసుకొస్తుందని ఆదానిని వెంటనే అరెస్టు చేయాలని అలాగే ఆదాని చేసిన మోసాలను బహిర్గతం చేయాలని అన్నారు. మోసం చేసిన ప్రభుత్వ ధనాన్ని, ప్రజా ధనాన్ని ఆదానీ నుండి రికవరీ చేయాలని అన్నారు. బ్యాంకుల నుండి రుణాలు పొంది కట్టకుండా ఎగవేత చేసిన బడాకంపెనీలపై తక్షణం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగ వ్యతిరేక కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగ పడే సంస్థలైన ఎస్‌బిఐ, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లను ప్రభుత్వ మనుగడలో ఉండేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంకుపాక ధర్మ, బత్తుల సాయి, వెంకటేష్, నల్ల ప్రసాద్, పద్దం విజయలక్ష్మి, తుపాలకు శాంతి, జాన్‌బీ, గాజుబోయిన కృష్ణవేణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):*
పట్టణంలోని కోనేటిబజార్‌లో గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి తెల్లవారుజామునుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు, అలంకరణలు జరిపారు. పలువురు అభిషేకాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన వగ్గెల పూజ



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):*
తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు, టిపిసిసి మెంబర్ వగ్గెల పూజ సోమవారం కలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురంలో జరుగుతున్న నేపధ్యంలో రేవంత్ రెడ్డి క్యాంప్ వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకొని కొంతసేపు మాట్లాడారు. ఆమెతో పాటు ఎంపిటిసి వగ్గెల అనసూయ ఉన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద సిపిఐ ధర్నా




*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):*
మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ నేపధ్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించిన అనంతరం బ్యాంక్ వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సయ్యద్ సలీం మాట్లాడారు. ఆదాని స్టాక్స్ కుంభకోణంలో ఆదానిపై జాయింట్ పార్లమెంటరీ కమిటి(జెపిసి)వేసి విచారణ జరపాలని అన్నారు. అదే విధంగా రైతాంగ వ్యతిరేక కార్పొరేట్‌కు అనుకూలమైన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకులను, ఎల్‌ఐసి సంస్థను ప్రైవేటీకరణ అనే అంశాలను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, సయ్యద్ రఫీ, కృష్ణమూర్తి, సత్యనారాయణ, నాగేంద్రబాబు, సజ్జ శ్రీను, షేక్ నాగూర్, ఖాసీం, చీపుర్ల సత్యవతి, రిజ్వాన, మున్నీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి నిధులు కేటాయించాలి

*కురవి,ఫిబ్రవరి13,(ప్రభాతవార్త):*
పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్, తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వినోద్,భద్రాజి,మహేష్,బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం నిర్మాణంలో ప్రభుత్వ నిర్లక్ష్యం



*మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి13,(ప్రభాతవార్త):*
రాష్ట్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో అలసత్వం ప్రదర్శిస్తుందని బిఎస్‌పి జిల్లా ఇంచార్జ్ దార్ల శివరాజ్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో వేల్పుల సత్యంనగర్ ప్రాంతంలో నిర్మాణం జరుగుతున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఆ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 160డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసి సుమారు నాలుగు సంవత్సరాలు అవుతున్నా నేటికి పూర్తికాలేదని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి వాటికి కేటాయించిన నిధులను ప్రకదారి పట్టిస్తున్నారని, కీలకపదవులను అగ్ర కులాల సంపన్నులకే కేటాయిస్తూ బిసిలకు మాత్రం నిర్ణయాలు చేయలేని పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తగరం నాగన్న, దార ప్రసాద్‌రావు, ఐనాల పరుశురాములు, తొకల నాగరాజు, గుగులోతు శేఖర్‌నాయక్ ఉన్నారు.

## అదాని కార్పోరేట్ దోపిడిపై విచారణ జరిపించాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి13,(ప్రభాతవార్త):*




కేంద్రంలో పాలిస్తున్న బిజెపి నరేంద్రమోదీ ప్రభుత్వం దేశసంపదను ఆవిరిచేసిన అదాని కార్పోరేట్ దోపిడిపై విచారణ జరిపించాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాకేంద్రంలోనే జీవితభీమా సంస్థ(ఎల్ఐసి),ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ అండదండలతో గౌతమ్అదాని ప్రభుత్వ రంగ సంస్థలను లూటి చేస్తున్నారని అదాని వ్యవహారం వలన ఎల్ఐసి,ఎస్‌బిఐ సంస్థలు నష్టాల్లో కూరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం ఇలాంటి సంస్థలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్, నాగెల్లి యాకమ్మ, పద్మ, నాగార్జున, జమున,మహేష్, శ్రీకాంత్, భద్రయ్య, నర్సయ్య, ఎండి అలీమా, వీరన్న, రమణ పాల్గొన్నారు.

## రహస్య ఒప్పందాలను బహిర్గతం చేయాలి

*మరిపెడ,ఫిబ్రవరి13,(ప్రభాతవార్త):*
దేశ ప్రధాని నరేంద్రమోదీ, ఆదానిల మధ్య రహస్య ఒప్పందాలను బహిర్గతం చేయాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్‌బిఐ బ్యాంకు ముందు సిపిఐ జాతీయసమితి పిలుపు మేరకు మండలపార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అవినీతి పునాదులపై నిర్మించిన సామ్రాజ్యం ఎక్కువకాలం నిలువదన్నారు. ఎల్ఐసి సంస్థ వద్ద 80వేల కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి 5300కోట్లు, నేషనల్‌బ్యాంకు నుండి 7వేల కోట్లు, ఎస్‌బిఐ నుండి 25వేల కోట్ల రూపాయలు నరేంద్రమోదీ ఆదేశాలతో అదానికి అప్పులివ్వడం జరిగిందన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి క్షీణించి దేశ భవిష్యత్తు దెబ్బతిన్నందున వారి ఆస్తులన్ని వేలం వేసి భారతదేశాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొగుల శ్రీనివాస్, యాకన్న, శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.




## వేణుగోపాలస్వామి భూముల సమస్యలను పరిష్కరించండి



*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త :*
స్థానిక అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్యవర్గ ప్రమాణ స్వీకార సభకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుని మండలానికి చెందిన ప్రముఖ వేదపండితులు సామూహికంగా సత్కరించారు. స్థానికంగా ఉన్న అతి పురాతన దేవాలయాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన స్థానిక వేణుగోపాల స్వామి వారి దేవస్థాన భూములను కాపాడాలని, వాటి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా యంయల్ఏ ని కోరారు. అనంతరం విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు రమేష్, వేణుగోపాలస్వామి, షిర్డీ సాయిబాబా ఆలయ అర్చకులు ఆచార్యులు, ప్రముఖ వేదపండితులు కామవరపు విజయమారుతీశర్మ, కౌతా సూర్యనారాయణ శాస్త్రి, కౌతా తేజ, చంద్రాభట్ల రవిచంద్ర, చైతన్య లు యంయల్ఏ ని శాలువాతో,వేద మంత్రోశ్చరణతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శివాలయ నూతన కార్యవర్గ కమిటీ అధ్యక్షులు దారా రమేష్,జ్యోతి దంపతులు, పానుగంటి చిట్టిబాబు, బండ్ల లక్ష్మయ్య, ఉయ్యాల లక్ష్మణరావు, శకుంతల, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు,ఉపసర్పంచ్ దారా యుగంధర్ తదితరులు ఉన్నారు.

## మహాశివరాత్రి గోడపత్రిక ఆవిష్కరణ



*అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 13 , (ప్రభాతవార్త*
మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలోమహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఈ నెల 17 వ తేదీ నుండి 3 రోజులపాటు నిర్వహించనున్నఉత్సవాల గోడ పత్రికలను దేవాదాయ శాఖా మంత్రి అల్లోల ఇంద్ర కిరణ్ రెడ్డి, సాహితీ అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ చేతులమీదుగా హైదరాబాద్‌లో సోమవారం ఆలయ పునఃనిర్మాణ కర్త మారగానిశ్రీనివాసరావు ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్నిఏర్పాట్లు చేయాలని, మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాం క్షలు తెలియజేసినట్లు తెలిపారు. అనంతరంఅసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావులనుకలిసి ఉత్సవాల కరపత్రికలను అందజేసి ఉత్సవాలను వారిని ఆహ్వానించినట్లు తెలియజేశారు.



# వివిధ శాఖల సమన్వయంతో జాతర కొనసాగించాలి

-రహదారి ఏర్పాటుకు ఎంఎల్ఏ హామీ
-సమీక్షా సమావేశంలో రాములు నాయక్

**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13**

మహాశివరాత్రి సందర్భంగా సింగరేణి మండలం కోటిలింగాల జాతరను వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా కొనసాగించాలని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ ఆలయ ప్రాంగణంలో సోమవారం సింగరేణి మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు సంబంధించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధానంగా విద్యుత్ సరఫరా నిరంతరం జరిగేలా సంబంధిత ఎఇ పర్యవేక్షించాలన్నారు. జాతరకు వచ్చే ప్రజలకు తాగునీటి ఇబ్బంది కలగకుండా మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. జాతర మొత్తాన్ని మూడు సెక్టార్లుగా విభజించి భక్తులకు



ఎలాంటి ఇబ్బంది కలగకుండా పార్కింగ్, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు పర్యవేక్షించాలన్నారు. శానిటేషన్‌కు సంబంధించి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. స్థానిక పంచాయతీ సిబ్బందితోపాటుగా ఇతర పంచాయతీల నుండి వాటర్ టాంకర్లను తీసుకువచ్చి నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు బుగ్గవాగు సమీపంలో ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వాగు వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటుచేయాలని సూచించారు. సింగరేణి మండలం నుండి పేరుపల్లి ద్వారా కిలోమీటరున్నర రహదారి ఏర్పాటుచేయాలని స్థానికులు కోరగా వాటికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని డిఇకి సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, అధికారులు ఎంపిడివో చంద్రశేఖర్, ఎంఆర్ఓ శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, కోటమైసమ్మ ఇఒ వేణుగోపాలాచార్యులు పోలంపల్లి సర్పంచ్ సక్రునాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్ పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

## -పొంగులేటి అనుచరుల భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ

**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13**

ఈనెల 15న వైరాలో జరిగే పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. కారేపల్లిలో సోమవారం పొంగులేటి అనుచరులు భారీ సంఖ్యలో మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనానికి సంఘీభావంగా కార్యకర్తలు నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ నుండి పోలీస్‌స్టేషన్ వరకు ప్రదర్శనగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఇమ్మడి మాట్లాడుతూ ప్రజాబిమానాన్ని చూరగొన్న పొంగులేటి శ్రీనన్న పదవి లేకపోయినా సేవా రంగంలో ముందున్నట్లు చెప్పారు. 2018నుండి ఎన్ని అవమానాలు



జరిగినా ప్రజలతోనే మమేకమై ప్రజాసమస్యలే ఎజెండాగా పనిచేసారన్నారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపధ్యంలో శ్రీనన్న అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరిని గుర్తుంచుకుని రాబోయే రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తారని తెలిపారు. 2014, 2018, ఎన్నికల్లో శ్రీనివాసరెడ్డి అండతోనే ఎంఎల్ఏలుగా గెలిచారని రాబోయే ఎన్నికల్లోకూడా పొంగులేటి అభ్యర్ధిగా పోటీ చేస్తున్న విజయాబాయి గెలుస్తుందని అన్నారు.



ప్రతి కార్యకర్త శ్రమించి పొంగులేటి శ్రీనన్న మద్దతుతో పోటీచేస్తున్న అభ్యర్ధుల విజయానికి కృషి చేయాలన్నారు. ప్రజాబిమానంతో తిరుగులేని శక్తిగా మన్ననలు పొందిన పొంగులేటికి అండగా నిలవాలన్నారు. వైరాలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు శ్రీనునాయక్, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, మల్లెల నాగేశ్వరరావు, ఎండి హనీఫ్, షేక్ మజీద్‌పాషా, మనికొండ నాగేశ్వరరావు, పాలిక లింగయ్య, ఆలోతు నందరాజ్, హేమ్లా పాల్గొన్నారు.

# మహనీయుల చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13**

స్వాతంత్ర్య సంగ్రామంతో పాటు ప్రజాసేవ కార్యక్రమాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుల చరిత్రలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కారేపల్లి ఎస్ఐ పి రామారావు అన్నారు. సింగరేణి మండలం గుంపెళ్లగూడెంలో ఉపసర్పంచ్ ఎర్రబెల్లి దుర్గా శ్రీను ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహ ప్రతిష్టకు సంబంధించి కారేపల్లి ఎస్ఐ పి రామారావు భూమి పూజ సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించటమే కాకుండా దేశ



ఉప ప్రధానిగా వ్యవహరించిన జగజ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటుచేయడం పట్ల ఉపసర్పంచ్ ఎర్రబెల్లి దుర్గా శ్రీనును అభినందించారు. 1935లో ఆలిండియా డిప్రెజ్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో జగజ్జీవన్‌రాం కీలకపాత్ర వహించారన్నారు. నేతల విగ్రహాలను ప్రతిష్టించి వారిని స్మరించుకోవడం గొప్ప విషయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో గుంపెళ్లగూడెం సర్పంచ్ గుగులోతు రాములు, ఎర్రబెల్లి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు యర్రబెల్లి రఘు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పారపు నాగేంద్రబాబు, విద్యాకమిటి చైర్మన్ యర్రబెల్లి సుదాకర్, అనిల్, విగ్రహ ప్రతిష్ట కమిటి అధ్యక్షులు అందె స్వామి, పల్లె సంతోష్, గుగులోతు వీరన్న, ఎర్రబెల్లి లక్ష్మయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అదాని కార్పోరేట్ దోపిడిపై విచారణ జరిపించాలి

**మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**

కేంద్రంలో పాలిస్తున్న బిజెపి నరేంద్రమోదీ ప్రభుత్వం దేశసంపదను ఆవిరిచేసిన అదాని కార్పోరేట్ దోపిడిపై విచారణ జరిపించాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం జీవితభీమా సంస్థ(ఎల్ఐసి),ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ అండదండలతో గౌతమ్అదాని ప్రభుత్వ రంగ సంస్థలను లూటి చేస్తున్నారని అదాని వ్యవహారం వలన ఎల్ఐసి,ఎస్‌బిఐ సంస్థలు నష్టాల్లో కూరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం ఇలాంటి సంస్థలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాం బలక్ష్మి, వెలుగు శ్రావణ్, నాగెల్లి యాకమ్మ, పద్మ, నాగార్జున, జమున,మహేష్, శ్రీకాంత్,భద్రయ్య, నర్సయ్య, అలీమా, వీరన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.




# కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ అన్నారు. సింగరేణి మండలం బాగ్యనగర్ తండాలో జరుగుతున్న కంటి వెలుగు వైద్యశిబిరాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిసమస్యలు ఎదుర్కోంటున్నవారు శిబిరాలకు హాజరై వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా మందుల పంపిణీతోపాటు కళ్లద్దాలను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల జాతీయ కుష్టి నివారణ ముగింపు సమావేశం



**వైరా, ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**

వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల జాతీయ కుష్టి నివారణ ముగింపు సమావేశం నిర్వహించారు. జాతీయ నివారణ ముగింపు సభలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ ముఖ్య అతిధిగా హాజరై కుష్టి రోగానికి రాకఉండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ ఉదయలక్ష్మి మాట్లాడుతూ పిల్లల్ని తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌కె శాస్త్రి డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ రంగారెడ్డి పాల్గొన్నారు.

# మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం

**వైరా, ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**



ఉచిత అల్పాహారం అందించిన ధాత తాళ్ళూరి ప్రసన్న కుమారి వారి కుమార్తె శ్రీత కీర్తిశేషులు టివి5 మాజీ ఎడిటర్ స్వర్గీయ తాళ్ళూరి అరుణ్‌సాగర్ వారి జ్ఞాపకార్ధం మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా ఉచిత అల్పాహారం వైరా మున్సిపాలిటీ 8వ వార్డు బంకు కాలనీలో సోమవారం మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా ఉచిత అల్పాహారం వైరా మున్సిపాలిటీ 8వ వార్డు పెట్రోల్ బంకు దగ్గర కాలనీలో 200 మందికి లయన్ తాళ్ళూరి ప్రసన్నకుమారి, శ్రీత అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, 8వ వారునడ కౌన్సిలర్ కన్నెగంటి సునీత, లయన్స్ పెనుగొండ ఉపేందర్, రీజనల్ సెక్రటరి ఏపూరి రాజారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, గద్వాల రవీందర్, వనమా వెంకటేష్, రాయపూడి నారాయణరావు, కన్నెగంటి హుస్సేన్, రమేష్, ఉడత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీని ఆదరించండి: మాజీ మంత్రి సంభాని



కల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కల్లూరు మండలంలోని లింగాల, వాచ్యానాయక్ తండా, బోడెమల్లే గ్రామాలలో జెండా ఆవిష్కరణలు చేసి పాదయాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంభాని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఛార్జ్ షీట్‌ను, రాహుల్‌గాంధి సందేశాన్ని గడప గడపకి తిరుగతూ కరపత్రాలను ప్రజలకు అందజేసి, పల్లెలోని ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, స్టేట్ ఎస్సీ డిపిటి కన్వీనర్ కొండూరి కిరణ్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి గోపాలస్వామి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, పాయ్‌పూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శర్మ, బిసి సెల్ అధ్యక్షులు పుల్లారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగపోగు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటలు కరెంట్ ఇవ్వాలి

### - కిసాన్ సెల్ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి



కల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

రైతులకు 24 గంటలు కరెంట్ ఇవ్వాలని కిసాన్ సెల్ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి అన్నారు. రాష్ట్ర సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ఆదేశాలతో సోమవారం కరెంట్ ఆఫీస్ ముందు నిరసన తెలియజేసి ఎఈ గణేష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులకు 24 గంటలు కరెంట్ లేకపోవడం వలన పంట పొలాలు ఎండిపోతున్నాయని, కరెంట్ కోతలు లేకుండా త్రిఫేస్ 24 గంటలు కరెంట్ ఇవ్వాలని, ఏసిడి ఛార్జీలు వేయడం వలన సామాన్య ప్రజలకు భారంగా ఉందని, త్రీఫేస్ కరెంట్ పగలు తప్పనిసరిగా ఉండాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వనుకూరు నరసింహారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు గోసు వెంకట కృష్ణ, యరమల నర్సి రెడ్డి, ఓబిరెడ్డి కృష్ణారెడ్డి, శీలం కృష్ణారెడ్డి, ఓబిరెడ్డి రాంశేషిరెడ్డి, లక్కిరెడ్డి తులిశమ్మ, ఇజ్జగాని శ్రీలత, తల్లపురెడ్డి నారాయణరెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయిలో భారతకీర్తి పతాకాన్ని ఎగురవేసిన ఘనత ప్రధాని మోడిదే

### - భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి



తల్లాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ప్రపంచ స్థాయిలో భారతకీర్తి పతాకాన్ని ఎగురవేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడిదేనని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిజేపి నిర్వహిస్తున్న స్టేట్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో వీధి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడి సారథ్యంలో అవినీతి లేకుండా సురక్షితమైన సుపరిపాలన నడిపిస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడి కలలు గనే నవ భారత నిర్మాణానికి మీరంతా చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలన అవినీతిమయమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కి విఆర్ఎస్ పలకటం తథ్యం అన్నారు. రేపు రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పట్టం కడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, జిల్లా కార్యదర్శులు నున్నా మిశ్రా, నాయుడు రాఘవరావు, మండల ప్రధాన కార్యదర్శి గాద కృష్ణారావు, రాయల రమేష్, తొండపు మధు, కొమ్మినేని శ్రీనివాసరావు, గ్రామస్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జవీఆర్ ఓసీ, సీహెచ్‌పీలను సందర్శించిన డైరెక్టర్



సత్తుపల్లి, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనిని మరియు కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సీహెచ్‌పీ) లను సింగరేణి డైరెక్టర్ (ఇ అండ్ ఎం) పి. సత్యనారాయణ సోమవారం సందర్శించారు. కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసి మరియు సీహెచ్‌పీల యొక్క పనులు జరిగే విధానాన్ని ఆయన పర్యవేక్షించారు. బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు అంతరాయం కలగకుండా సీహెచ్‌పీని పూర్తి సామర్థ్యంతో ఉపయోగించుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ పలు సూచనలు చేశారు. అనంతరం సత్తుపల్లి జీఎం క్యాంపు ఆఫీస్ నందు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకతపై డైరెక్టర్ సత్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎం కొత్తగూడెం ఏరియా జక్కం రమేష్, సీహెచ్‌పీ జనరల్ మేనేజర్ స్వామి నాయుడు, జేవీఆర్ ఓసీ మరియు కిష్టారం పీవో ఎంవి. నర్సింహారావు, ఏరియా సివిల్ ఇంజనీర్ సూర్యనారాయణ, పీఏ లక్ష్మణ మూర్తి, వెల్ఫేర్ అధికారి సంధీప్ కుమార్, కొత్తగూడెం ఏరియా అధికారులు పాల్గొన్నారు.

# విచారణ చేసి సమస్యకు సంబంధించిన నివేదిక సమర్పించండి

పెనుబల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని అడవిమల్లేల గ్రామ సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్ అడవిమల్లేల గ్రామం సర్వే నెం. 1లో సన్న, చిన్నకారు రైతులకు సాగులో ఉండి నేటికి పట్టాదార్ పాస్‌పుస్తకాలు అందలేదని వారికి ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు అందడం లేదని, అట్టి భూ సమస్య లను పరిష్క రించి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని సమర్పించిన దరఖాస్తును కలెక్టర్ సోమవారం ఖమ్మం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయాల సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పరిశీలించారు. విచారణ చేసి సమస్యకు సంబంధించిన నివేదిక సమర్పించాల్సిందిగా పెనుబల్లి మండల తహాశీల్దార్‌ను ఆదేశించారు.

## కప్పలబంధంలో కంటి వెలుగు కార్యక్రమం



కల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని కప్పలబంధం గ్రామపంచాయితీలో సర్పంచ్ నందిగాం ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిధులుగా ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, కల్లూరు మెడికల్ ఆఫీసర్ నవ్యకాంత్, ఇస్రత్ తబస్సుమ్, సూపర్‌వైజర్ రామారావు, వాణి, రాజేష్, ఉప సర్పంచ్ మందపాటి మాధవరెడ్డి, పంచాయితీ సెక్రటరి నవీన్‌రెడ్డి, వార్డు మెంబర్లు ముక్కెర నరేందర్‌రెడ్డి, కర్నాటి శివశంకర్‌రెడ్డి, గుంజి రాము, ఎఎన్‌ఎం షమీనా, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం గృహాలు లబ్దిదారులకు పంపిణి



కల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

కల్లూరు పట్టణంలో లబ్దిదారులకు డబుల్ బెడ్రూం గృహాలు తహాశీల్దార్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో సోమవారం పంపిణీ చేశారు. దరఖాస్తుదారులు 1278 మంది దరఖాస్తు చేసుకోగా రెవిన్యూ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది వారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి సర్వే ప్రకారం 231 మంది అర్హుల జాబితాను సిద్ధం చేశారు. వారిలో 96 మందికి లాటరీ పద్ధతి ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో పంపిణీ చేశార. అనంతరం మరి కొంత మందికి అర్హులై ఉన్నా కూడా గృహాలు దక్కనందున రోడ్డెక్కి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించగా ఎస్సై జోక్యంతో శాంతించారు. సర్పంచ్ లక్కినేని నీరజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ బాబ్జి ప్రసాద్, ప్రత్యేక అధికారి సునీత, ఆర్ఐలు స్టాలిన్, అన్వర్‌లతో పాటు రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



తల్లాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

తల్లాడలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి దొడ్డా శ్రీను ప్రారంభించారు. స్థానిక రైతు వేదికలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డాక్టర్ రత్నమనోహర్‌తో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల అనంతరం రోగులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు దగ్గుల రఘుపతిరెడ్డి, సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్‌కుమార్, ఉమా ఉదయ్, చల్లా తిరుమలాదేవి, దూపాటి భద్రరాజు, డి. వెంకట్‌లాల్, గుండ్ల వెంకటేశ్వర్లు, సీహెచ్‌ఓ జి. భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామ పంచాయతీలు

## గ్రామాల్లో డ్రైనేజీ అస్తవ్యస్తం- ఎండిపోయిన పల్లె ప్రకృతి నర్సరీలు వనాలు - గ్రామాల్లో సేకరించిన తడి చెత్త, పొడి చెత్త -అటువైపు తొంగి చూడని అధికారులు

**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :**
పల్లెలను పట్టుసీమలుగా అభివృద్ధి పరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. కోట్లు ఖర్చు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి గ్రామాల అభివృద్ధికి పాటుపడుతుంటే కానీ కొంతమంది అధికారులు ప్రజాప్రతినిధ/లు





నిర్లక్ష్యంతో క్షేత్రస్దాయిలో అవి అమలు కావట్లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్న లక్ష్యం నీరుగారుతోంది. తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు సుద్దవాగు తండా తాళ్ళచెరువు కేశవాపురం ఎదులచెరువు ఇస్లావత్ తండా హాస్నాబాద్, లక్ష్మీదేవిపల్లి తండా, సోలిపురం, రఘునాధపాలెం, మేకలతండా పలు గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు నిర్లక్ష్యం వల్ల గ్రామాల అభివృద్ధితో పాటు నర్సరీలు పల్లె పకృతి వనాలు ఎండిపోతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం వేసవికాలంలో నర్సరీలో మొక్కలను ఎప్పటికప్పుడు సంరక్షణ సస్యరక్షణ చర్యలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు మొక్కలకు నీళ్ళు అందిస్తూ వర్షాకాలం వచ్చేవరకు వేసవికాలంలో జ్గారత్త తీసుకోవాల్సిన చర్యలు పంచాయితీ కార్యదర్శులు నిర్లక్ష్యం వల్ల నర్సరీలో ఖాళీ



సంచులతో మొక్కలు దర్శనమిస్తున్నాయి. పంచాయితీ కార్యదర్శులు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉంటూ ప్రజలకు సేవలందించాల్సి ంది. పోయి 11గంటల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయాల తాళాలు తీయకపోవడం శోచనీయం. మండల కార్యాలయంలో మీటింగ్‌లో ఉన్నా లేకపోయినా మీటింగ్‌లో ఉన్నామంటూ ప్రజలను



మభ్యపెడుతూ వస్తున్నారు. కొందరు కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలు కోర్టుల పనుల నిమిత్తం షూర్టీ సంతకాల కోసం గ్రామ పంచాయితీకి వెళ్ళే గుమస్తాలతో జమానత్ కాగితాలపై రాయించి రబ్బర్ స్టాంపులతో ముద్రలు వేసి కార్యదర్శి సంతకాలు గుమస్తాలే పెడుతున్నారు. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం శోఛనీయం. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, గ్రామపంచాయితీలను సందర్శించి కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాకరవాయి గ్రామంలో నివాస గృహాలకూ రైతుబంధు

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం నుండి ఏనుగుంట తండా పోయే కాకరవాయి శివారు వరకు నివాస గృహాలకు రైతుబంధు డబ్బులు వస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. మండల పరిధిలోని కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ పోలీస్ పట్వారి అయిన ఎర్రసాని వెంకటరెడ్డి అనే రైతు సుమారు 20సంవత్సరాల క్రితం వ్యవసాయ భూమిని ఇండ్ల స్ధలాల కొరకు కాకరవాయి గ్రామస్తులకు విక్రయించినారు. అదే గ్రామానికి చెందిన ప్రజలు నివాస గృహాలను ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు. కానీ కొంతమంది గ్రామ పంచాయితీ అధికారుల నిర్లక్ష్యం వల్ల స్ధలాల్లో నివాసం ఉంటున్న వారికి ఇంటి నెంబర్లు విద్యుత్




మీటర్ నెంబర్లు ఇంటి పనులు నీటి పనులు చెల్లించుకుంటూ వస్తూ ఉన్నవారికి అదే రెవిన్యూ సర్వే నెంబర్‌లో వ్యవసాయ భూమి నిమిత్తం తెలంగాన ప్రభుత్వం ఏర్పడ్డ కానుంచి రైతుబంధు డబ్బులు సంబందిత యజమానికి జమౌతున్నాయి. గతంలో పనిచేసిన రెవిన్యూ ప్రస్తుతం పనిచేస్తున్న అదికారులు మాత్రం మామల మత్తులో మునిగి ఆ విషయాన్ని పక్కన పెట్టారు. ఇప్పటికే సుమారు 20ఎకరాలభూమి నివాస గృహాలకు రైతుబంధు డబ్బులు జమ అయినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూములతో పాటు వ్యక్తిగత భూములకు సర్వే చేయమని అధికారులకు ఆదేశాలు దారి చేసిన పట్టించుకోకపోవడం శోచనీయం. వ్యవసాయ శాఖాధికారులు సైతం రైతుబంధు సంబందించిన భూములను ఆన్‌లైన్ చేయటంలో నిర్లఝ్యం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఆర్ధిక విషయంలో నిర్లక్ష్యం చూపిస్తున్న విషయం అందిరికి తెలిసిందే. ఇప్పటికైనా ఇలాంటి విషయాలు మండల గ్రామ పంచాయితీ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోకుంటే రాష్ట్ర ఖజానాకు భారీ గండిపడే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు.




# రావికుంట చెరువు విస్తీర్ణానాన్ని సమగ్ర సర్వే చేయించాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**
తిరుమలాపురం గ్రామంలోని రావికుంట చెరువు విస్తీర్ణంను సమగ్రంగా సర్వే చేయించాలని ఆగ్రామ దళితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం తిరుమలాపురం గ్రామంకు వచ్చిన నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వారు వినతిపత్రం అందచేసారు. తిరుమలాపురం గ్రామ దళితులమైన తమ భూములు రావికుంట చెరువు విస్తీర్ణంలో కల్సి పోవడం వలన తాము దినసరి కూలీలుగా జీవిస్తున్నామని వారు చెప్పారు. రావికుంట చెరువు విస్తీర్ణంను సమగ్రంగా సర్వే చేయించి మిగిలిన భూమిని దళితులమైన తమకు ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ దళితులు కుక్కల ఆనందరావు, కుక్కల సుందరరావు, నెమలి పున్నయ్య, గోపాల్, గురవయ్య, కుక్కల లాజరు, కుక్కల వెంకటేశ్వరరావు, నెమలి నాగరాజు, ప్రభాకరరావు, అశోక్, సురేష్, కాంతయ్య, దేవదాసు, దానయ్య పాల్గొన్నారు.

# అధికారపార్టీ నేతలకు మూడు లక్షలు ఇస్తే ఇళ్లు ఇస్తారటా..

**కురవి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:**
అర్హులైన ఇళ్ల లేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం మంజూరు చేసే డబుల్‌బెడ్‌రూంను ఇవ్వాల్సిన అధికారులు బిఆర్‌ఎస్ పార్టీ నాయకుల కనుసైగల్లో డబ్బులు ఇచ్చిన వారికే ఇళ్ల మంజూరు చేస్తున్నారని మండలంలోని నేరడ గ్రామానికి చెందిన గ్రామస్థులు ఆరోపిం చారు. సోమవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మూడు లక్షలు ఇస్తేనే పేరు నమోదు చేస్తున్నారని ఆరోపిస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ.. తహశీల్దారుతోపాటు గ్రామసర్పంచ్ ఇద్దరి కనుసైగల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేసి వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇళ్లులేని వారికి డబుల్‌బెడ్‌రూం కేటాయించాలని పలుమార్లు సర్పంచ్‌కి విన్నవించుకున్నా పొంతనలేని సమాదానం చెపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో పూర్తిగాస్థాయిలో విచారణ చేసి అర్హులైన పేదలకు న్యాయం చేసి ఇలాంటి వారిపై చర్యలు

# ప్రేమకు ప్రతిరూపం తెల్లూరి దంపతులు



**పెద్దలు తిరస్కరించడంతో ఆదర్శ వివాహం**
**కులాలు వేరైనా అన్యోన్య దాంపత్యం**
**కుటుంబం పోషణలోనూ ఉద్యోగంలోనూ మొదటి స్దానం**
**2020 గవర్నర్ తమిళసై చేతుల మీదుగా ఉత్తమ అవార్డు**
**తెల్లూరి శ్రీనివాసపై పలువురి ప్రశంస**

**చింతకాని, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**
కొంత మంది దంపతులను చూస్తే ఈర్ష కలుగుతుంటుంది. 60ఏళ్ళు దాటినప్పటికీ విడదీయరాని ప్రేమానుబంధంతో ముడి వేయబడి ఉంటారు. ఒకరిని మించి ఒకరు ఏ పనిని చేయడానికి సంకల్పించారు. భోజనం చేయరు. ఒంటరిగా ఎక్కడికి వెళ్ళరు. పెళ్ళయిన తర్వాత తమ తమ బలహీనతలను గ్రహించి వ్యధలను, చేదు అనుభవాలను, కష్టనష్టాలను భరించిన తర్వాత ఇంకా వారి మధ్య అంతటి గాఢ అనుబంధం ఏలా ఉంటుందో చెప్పటానికి ప్రదాన కారణం వారి మధ్య ఉన్న ప్రేమతోనే సాధ్యం. ఈ కోవకు చెందిన వారే చింతకాని ఎంపీడీవో శ్రీనివాసరావు దంపతులు ప్రేమికుల దినోత్సవానికి పురస్కరించుకొని వారికోసం వార్తా ప్రత్యేక కథనం... కృష్ణాజిల్లా పెనుగంచిప్రోలు మండలం వెంగనాయపాలెం గ్రామానికి చెందిన భూమన వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ దంపతులకు నాగమణి అనే కుమార్తె కలదు. ఆమె 1989 ఖమ్మంలో తన అమ్మమ్మ ఇంటి దగ్గర నివాసం ఉంటూ ఇంటర్మీడియట్ చదువుకునేది. అదే సమయంలో 1991లో ఖమ్మం రోటరీనగర్ ప్రాంతంలో తెల్లూరి శ్రీనివాస్ ట్యూషన్స్ చెప్పుకుంటూ ఉండేవాడు. నాగమణి కూడా శ్రీనివాసరావు చెప్పే ట్యూషన్‌కు చదుకునేందుకు వచ్చేది. ట్యూషన్ చెప్తున్న క్రమంలో నాగమణి, శ్రీనివాసరావుల మధ్య స్నేహం ఏర్పడి అది కాస్త ప్రేమగా మారింది. వివాహం చేసుకుని కలసి బతకాలనే వారికి పెద్దల రూపంలో చిక్కువచ్చిపడింది. కులాలు వేరు కావడంతో వారి ప్రేమను పెద్దలు నిరాకరించగా వారిని ఎదిరించి ఇరువురి కుటుంబాలను లెక్కచేయకుండా సంవత్సరం కాలంలోనే వారి ఇద్దరు 1992లో సెప్టెంబర్‌లో ఏన్కూరు మండలం గార్లోడ్డు దేవాలయంలో ప్రేమ వివాహం చేసకున్నారు. ఆనాటి నుంచి ఆమెను కులాంతర వివాహం చేసుకున్నందుకు వెంగనాయపాలెం గ్రామస్తులంతా కలిసి ఐక్యంగా ఉండి నాగమణిని గ్రామానికి రానివ్వకుండా ఆంక్షలు విధించారు. ఆనాటి నుంచి అప్పట్లో వారి ఇరువురు ఖమ్మంలో ట్యూషన్ చెప్పుకుంటూ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తూ కష్టనష్టాలను ఓర్చుకుంటూ కుటుంబ జీవనాన్ని కొనసాగించారు. అలా జీవనాన్ని కొనసాగిస్తున్న క్రమంలో తేలూరి శ్రీనివాసరావుకు చదువుపై మక్కువ ఉండటంతో ఉన్నత చదువులు చదివి



జూనియర్ అసిస్టెంట్‌గా కారేపల్లిలో తొలి పోస్టింగ్ సాధించు కున్నారు. అసిస్టెంట్ స్ధాయి నుంచి ప్రమోషన్ మీద సీనియర్ అసిస్టెంట్, ఈవోఆర్డీగా పదోన్నతి పొంది ముదిగొండ మండలంలో 6సంవత్సరాలు పాటు పనిచేశారు. ఆ తర్వాత ప్రమోషన్‌లో ఎంపీడీవోగా పదోన్నతి పొందడంతో కారేపల్లి, కల్లూరు, మధిర, ముదిగొండ, చింతకాని, మండలాలలో ఎంపీడీవోగా పనిచేస్తున్నారు. ముదిగొండ మండలంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న క్రమంలో తెలంగాణ డెమోక్రసీ అవార్డుకు రాష్ట్ర గవర్నర్ తమిళసై చేతుల మీదుగా ఉత్తమ తెలంగాణ డెమోక్రసీ అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత కొనసాగిన ఆయన ఉద్యోగ బాధ్యతలలో ఉన్నత స్ధాయి అధికారులు ప్రశంసలు ఉండటంతో ప్రతి సంవత్సరం కూడా ఉత్తమ ప్రతిభ అవార్డును సాధించుకున్నారు. వారి గురించి తెలిసిన ప్రతి ఒక్కరూ వారి కష్టాన్ని శభాష్ శ్రీనివాస్‌రావు అంటూ ప్రశంసిసు_్తన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

## : కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, ప్రభాతవార్త**

ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశిస్తూ, ధరఖాస్తులను ఫార్వర్డ్ చేశారు. ఈ సందర్భంగా రఘునాథపాలెంఒ మండలం వేపకుంట్ల గ్రామానికి చెందిన గుమ్మా వెంకట రామనర్స య్య తాను వికలాంగుడినని, తన తండ్రి అయినటువంటి గుమ్మా కృష్ణయ్య, ఎస్ఎస్పి కల్లూరు డివిజన్ నందు లస్కర్‌గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారని, పించన్ పొందుతూ 12.1.2019లో మరణించారని, తన తల్లి కూడా 2010లోనే మరణించారని, తన తండ్రి పించన్ పుస్తకంలో తన పేరు నమోదు చేయడం జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా తన తండ్రి పెన్షన్ వికలాంగుడనైన తనకు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు తగు చర్యకై ఎన్ఎస్‌యల్‌బిసి అధికారికి సూచించారు. మధిర మండలం సిరిపురం గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు తమ గ్రామం సిరిపురంలో య 14-21 కుంటల భూమిలో స్మశాన వాటిక ఉందని, అట్టి స్మశాన వాటికను సర్వే చేయించి హద్దులు నిర్ణయించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యకై మధిర తహశీల్దార్‌ను ఆదేశించారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంకు చెందిన కందుల వీరబాబు తన తండ్రి పెద్ద వెంకన్న 2019లో రోడ్డు ప్రమాదంలో మరణించారని, అపద్బాంధు పథకం కొరకు దరఖాస్తు చేయడం జరిగిందని ఆపద్బాంధు పథకంను అందించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై జిల్లా రెవెన్యూ అధికారికి కలెక్టర్ సూచించారు. ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్‌లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఆర్థిక అక్షరాస్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

ఆర్థిక అక్షరాస్యతపై ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్స వాలను పురస్కరించుకొని భారతీయ రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన వాల్ పోస్టర్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 నుండి 17 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యానర్లు, పోస్టర్లను అన్ని బ్యాంకుల బ్రాంచుల్లో, శిక్షణ కేంద్రాల్లో ప్రదర్శించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, ఎల్డిఎం శ్రీనివాసరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మూడవ విడత అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలి

### -అర్హులైన జర్నలిస్టులందరికీ వర్తింపజేయాలి

### -జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) వినతి

**ఖమ్మం, ప్రభాతవార్త**

మూడవ విడత అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌కు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం వినతిపత్రం అందజేశారు. సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి అర్హులైన జర్నలిస్టులందరికీ మూడవ విడతలో అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కలెక్టర్ విపి గౌతమ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ అక్రిడేషన్‌ల కోసం జర్నలిస్టులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మూడవ విడత అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. యం ఫ్యానల్ లిస్టులో ఉండి, గడిచిన రెండు దఫాలలో అక్రిడేషన్‌లు రాకుండా మిగిలిన జర్నలిస్టులందరికీ మూడవ విడతలో కార్డులు మంజూరు చేసి జర్నలిస్టులను ఆదుకోవాలని కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ త్వరలోనే అక్రిడేషన్ కమిటీని మరోమారు సమావేశ పరిచి అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, దీనికి సంబంధించిన విధి విధానాలను తయారుచేసి సిద్ధంగా ఉంచాలని అక్కడే ఉన్న డిపిఆర్ఓ గౌస్‌ను ఆదేశించారఅఉ. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, టీఎస్ చక్రవర్తి, రాజేంద్రప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు వి. రామకృష్ణ, సహాయ కార్యదర్శి షేక్ జాని పాషా, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు యలమందుల జగదీష్, కరీష, అశోక్, మహిళా ప్రతినిధి వంగూరి ఈశ్వరి, నాయకులు వడ్డే రామారావు, మోహన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి

### తీర్థాల జాతరను పకడ్బందీగా నిర్వహించాలి

### సమీక్ష నిర్వహించిన అడిషనల్ కలెక్టర్ మధుసూదన్

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త**

తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న కూడలి జాతరలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ పేర్కొన్నారు. సోమవారం తీర్థాల దేవస్థానంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననుండడంతో భక్తుల కోసం ఆలయంలో, ఆలయ పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దేవ దర్శనం కోసం ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎలంటి అవాంఛనీయ ఘటనలూ చోటుచేసుకోకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా, జెడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, ఏసీపీ భస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి చేతల్లో కూడా చూపించాలి



## జిల్లా జడ్జీ డా॥ టి శ్రీనివాసరావు

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

అందరూ విద్యాభ్యాస సమయంలో భారతదేశం నా మాతృభూమి అనే ప్రతిజ్ఞను చేసి చదువుకొని వివిధ స్థానాల్లో స్థిరపడిన వారే అయితే చదువుకున్నప్పటి దేశభక్తిని మనం చేతుల్లో చూపిస్తున్నామా...? లేదా అనే అంశాన్ని ప్రతి ఒక్కరూ ఆత్మావలోకనం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నారు. స్థానిక మున్సి పల్ కార్యాలయంలో సిబ్బందికి న్యాయ పరమైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమాజంలో ప్రబలి ఉన్న అన్ని రుగ్మతలకి వరకట్నమే మూలమన్నారు. దీని వల్లనే భ్రూణ హత్యలు, అవినీతి ప్రబలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ తమ స్థానాలని గుర్తించుకొని ఆ విధంగా సమాజాన్ని ఎంతో కొంత తిరిగి ఇవ్వాలని కోరారు. జీవితం ఒక ప్రతిధ్వని లాంటిదని వివరించిన న్యాయమూర్తి మనం సమాజానికి ఏమి తిరిగిస్తామో అదే వెనక్కి పొందుతామన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత సుప్రీంకోర్టు మాజీ ఏదో ఒక రోజు తాము భూమిపై చేసిన కృత్యాలను భగవంతునికి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సమాజానికి మేలు చేయాలని సూచించారు. తాను తీసుకున్నది... తిరిగి ఇచ్చే విషంలో పింగాణి పాత్ర, మట్టి పాత్రల స్వభావాన్ని న్యాయమూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, న్యాయమూర్తులు డి రాంప్రసాదరావు, అర్చన కుమారి, సహాయ కమిషనర్ మల్లీశ్వరి ఇతర అధికారులు, న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మిగిలింది 47 రోజులే...

### - ప్రతీ రోజు 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలి

### - వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్లు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:**

ఉత్పత్తి లక్ష్య సాధనకు 47 రోజులు కీలకం అని, ప్రతీ రోజు 2.3 లక్షల ట న్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలని సింగరేణి డైరెక్టర్లు (పా) బలరాం, ఈఅండ్ఎం సత్య నారాయణరావు, ఆపరేషన్స్ ఎన్వీకే శ్రీనివాస్, పీఅండ్‌పీ జి.వెం కటేశ్వరెడ్డిలు సూచించారు. హైదరాబాద్ నుంచి అన్ని ఏరియాల జీఎంలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్య సాధన కోసం ప్రతీ రోజు 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నాయని పేర్కొ న్నారు. ఓబీ తొలగింపు కాంట్రాక్టులు అన్ని సమకూరనచడం జరిగిందని, ఈ నేపద్యంలో ఏరియాల వారీగా ప్రతీ జీఎం ఆధ్వర్యంలో ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు, మేనేజర్లతో సమీక్షలు జరిపి రోజుకు 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ జే.ఆల్విన్, జీఎం కో ఆర్డినేషన్ సురేష్‌లు పాల్గొన్నారు.